
10

## పోడు భూముల పంచాయితీ

- జన్నారం మండలం గడ్డంగూడలో ఉద్రిక్తత
- గుడిసెల తొలగింపునకు అధికారుల యత్నం
- అటవీ అధికారులపై పోడు రైతుల దాడి..


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

శనివారం | 24 మే 2025 | 13 పేజీలు


తడిసిన ధాన్యం.. రైతుల్లో దైన్యం



### అన్నదాతపై వరుణుడి కన్నెర్ర



# కల్లాల్లో కన్నీళ్లు

- చేతికి వచ్చిన పంట నీళ్లపాలు
- కల్లాల్లోనే తడిసి ముద్దయిన ధాన్యం
- కొనుగోలు కేంద్రాల్లో కుప్పలుగా ధాన్యపురాశులు
- నత్తనడకన కొనుగోళ్లు.. తూకంలో జాప్యం..
- హమాలీల కొరతతోపాటు అరకొరగా లారీలు
- అన్నదాతను వెంటాడుతున్న అకాల వర్షాలు
- రోజుల తరబడి కుప్పల వద్ద పడిగాపులు
- మార్కెట్ యార్డులో తడిసిన మొక్కజొన్న
- జొన్న కొనుగోళ్లకు మార్క్‌ఫెడ్ కొర్రీలు..
- కండ్ల ముందే కొట్టుకుపోయిన పంట..
- తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్

అధికారులూ.. స్పీడ్ పెంచండి..!

7లో

"జిల్లాలో మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు రైతులను నిలువునా ముంచాయి. భారీ వర్షం కారణంగా కల్లాల్లో ఉన్న ధాన్యం మొత్తం నీటిపాలు కాగా అపార నష్టం వాటిల్లింది. ఓ వైపు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించి, రైతుల నుంచి ధాన్యం సేకరిస్తున్నా, వరుణుడి భారి నుంచి రైతు తప్పించుకో లేకపోయాడు. వరి, మొక్కజొన్న కల్లాల్లో ఆరబోసిన ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది. చేతిక వచ్చిన పంట నీళ్లపాలు కావడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంట ప్రకృతి వైపరీతం కారణంగా నీటిపాలుకాగా, రైతులకు కోలుకోలేని విధంగా నష్టాన్ని కలిగించింది. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో తడిసిన మొక్కజొన్న కొనుగోలుకు మార్క్‌ఫెడ్ అధికారులు తేమ పేరుతో కొర్రీలు పెడుతూ రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నారు. నిర్మల్ జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతాల్లో భారీ వర్షం కురవడంతో వరి, మొక్కజొన్న తడిసిముద్దయ్యాయి.. దీంతో రైతులు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రోడ్డెక్కారు.. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ రైతులతో మాట్లాడి తడిసిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామని వారికి భరోసా కల్పించారు. అనునిత్యం సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీస్తున్నారు. మరో మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ సూచన మేరకు ధాన్యం కొనుగోళ్లను వేగిరం చేయాలన్నారు."




2

### నీటి కుంట నీకెందుకే..

# అంత కడుపు మంట

- ఆడుకుంటూ.. బయటకెళ్లి
- నీటి కుంటలో మునిగి ఇద్దరు చిన్నారుల మృత్యువాత
- కన్నీరుమున్నీరైన తల్లిదండ్రులు, బంధువులు
- అందరిని కంట తడిపెట్టించిన ఘటన
- కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తాటిపల్లిలో విషాద ఛాయలు

ఆడుకుంటూ ఆరుబయటకు బహిర్భూమికి వెళ్లిన ఇద్దరు చిన్నారులు నీటి కుంటలో మునిగి మృత్యువాత పడ్డారు. ఈ ఘటన కుమ్రం భీం జిల్లా కౌటాల మండలం తాటిపల్లిలో శుక్రవారం జరిగింది. బోయర్ లక్ష్మి(13), షెండే హన్సిక (11), కవిత, ఆడుకుంటూ ఊరు బయట చేనులోకి బహిర్భూమికి వెళ్లారు. పక్కనే ఉన్న కుంటలో తేలుతూ వాటర్ బాటిల్ కనిపించింది. దానిలో నీటిని తెచ్చేందుకు లక్ష్మి, షెండే హన్సి కుంటలోకి దిగి నీట మునిగి మృత్యుపాలయ్యారు.

### పులిని చంపిన కేసులో
## 16 మందికి రిమాండ్

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేట్ మండలం ఎల్లూరు అటవీ ప్రాంతంలో ఈ నెల 15న విద్యుత్ తీగలు అమర్చి పులిని హతమార్చిన కేసులు 16 మందిని రిమాండ్‌కు తరలించినట్లు శుక్రవారం జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్ తెలిపారు. పెంచికలపేట రేంజ్ పరిధిలో కే-8 పులిని కొంతమంది వేటగాళ్లు చంపి పాతి పెట్టగా, అనుమానితుడైన ఎల్లూరు గ్రామానికి చెందిన అపాచీ శ్రీనివాస్(ఏ1)ను అదుపులోకి తీసుకొని విచారించామన్నారు.



## బాల్య వివాహాల నిర్మూలనకు చర్యలు


4

- సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం
- బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి
- సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి
- మత్తు పదార్థాలు వినియోగించిన, రవాణా చేసిన డయల్ 100కు సమాచారం ఇవ్వాలి
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్
- ఉమ్మడి జిల్లాలోని మారుమూల గ్రామాల్లో జరుగుతున్న బాల్య వివాహాలపై 'ప్రభాత సమాచారం'లో వరుస కథనాలు..

జిల్లాలో బాల్యవివాహాలకు పూర్తి స్థాయిలో నియంత్రించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాల్యవివాహాల నిర్మూలన, లింగ నిర్ధారణ పరీక్షల నిషేధం తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో బాల్యవివాహాల నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.




బాల్య వివాహాలపై 'ప్రభాత సమాచారం' దినపత్రికలో ప్రచురితమైన కథనం



- గంజాయి సాగుచేస్తే ప్రభుత్వ పథకాలు కట్
- మాదకద్రవ్యాల కేసులలో జిల్లాలో ఇప్పటి వరకు 90 మంది అరెస్ట్
- యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్

జిల్లాలో మాదక ద్రవ్యాలను ఉక్కు పాదం తో అణివేసేలా అధికారులు సమన్వయం తో పని చేయాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పోలీసులు గంజాయి, మాదకద్రవ్యాలను కట్టడి చేస్తున్నారని, గంజాయి సాగు చేసేవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎలాంటివి అందకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటూ జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పించినట్లు తెలిపారు. 10లో



### అధికారుల పర్యవేక్షణ లోపంతో

# కొనుగోళ్లలో మరింత జాప్యం

### మొక్కజొన్న కొనుగోళ్లకు సవాలక్ష కొర్రీలు పెడుతున్న మార్క్‌ఫెడ్ అధికారులు





**ఇచ్చోడ, మే 23 (ప్రభాత సమాచారం)**

జొన్నలు విక్రయించేందుకు మార్కెట్ యార్డుల్లో పడిగాపులు కాస్తూ రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఎప్పుడు కొంటారోనని నిరీక్షిస్తున్నారు. మరో వైపు అకాల వర్షంతో చేతికి వచ్చిన పంటను కాపాడుకోడానికి తిప్పలు పడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో జొన్నల కొనుగోళ్లు మరింత జాప్యమవుతుందని విమర్శలు వస్తున్నాయి. మొక్కజొన్న కొనుగోళ్లకు అధికారులు సవాలక్ష కొర్రీలు పెడుతూ రైతులను నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. రోజుల తరబడి రాత్రంతా పగలనకా రైతులు ధాన్యం కుప్పల వద్ద ఉంటున్నప్పటికీ మార్క్‌ఫెడ్ సిబ్బంది మాత్రం తేమ పేరుతో రైతుల పండించిన పంటను తీసుకోకుండా నానా అవస్థలకు గురి చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. పంట చేతికి వచ్చిన తర్వాత పంటచెన్లలోనే తాము పండించిన పంటను ఆరబెట్టి మార్కెట్ కార్యాలయానికి అమ్ముకోవడానికి తీసుకు వచ్చినప్పటికీ రైతుల వద్ద నుంచి తీసుకోవాల్సిన ఇక్కడ ఉన్న నానా అవస్థలకు గురి చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఒకపక్క వర్షాలు ప్రారంభమై తాము అమ్ముకోవడానికి తీసుకు వచ్చిన పంట మార్కెట్ యార్డులో తడిసి ముద్దవుతున్నప్పటికీ అధికారులు మాత్రం తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తాము వారికి ఎంత బ్రతిమలాడినా పంటను తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉన్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పట్టించుకోవాల్సిన అధికారులు కానీ ప్రజాపతినిధులు కానీ తమ వైపు కూడా రావడం లేదని ఇక్కడ కొనుగోలు చేస్తున్న మార్క్‌ఫెడ్ సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మార్కెట్ యార్డుకు తీసుకువచ్చిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసే విధంగా చూడాలని వారు వేడుకుంటున్నారు.

---



### ఊరు ఖాళీ చేయమని

# బెదిరిస్తున్నారు..!

### ఇప్పల్‌నౌగాం గ్రామస్తులు ఆవేదన

**ఆసిఫాబాద్, మే 23 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్‌కు చెందిన కొంత మంది తమను ఊరు ఖాళీ చేయాలని తమను బెదిరిస్తున్నారని ఆసిఫాబాద్ మండలంలోని ఇప్పల్‌నౌగాం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే కోవ లక్ష్మిని కలవడానికి వచ్చిన వారు విలేకరులతో మాట్లాడారు. గ్రామంలో తాత ముత్తాతల నుంచి తాము నివాసం ఉంటున్నామన్నారు. ఇన్నేళ్లుగా నివాసం ఉంటున్న తమను ఎవరూ ఇలా ఇబ్బందులకు గురి చేయలేదని, కానీ ఇప్పుడు ఆసిఫాబాద్‌కు చెందిన కొంత మంది ఈ స్థలం మాది, ఊరు ఖాళీ చేయాలని, లేకుంటే జేసీబీతో ఇండ్లను కూల్చిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రాణాలు పోయినా ఊరును ఖాళీ చేయమని గ్రామస్తులు చెబుతున్నారు. కాగా గ్రామంలో ప్రస్తుతం 120పైగా కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. వీరికి జాతీయ మానవ హక్కుల కమిటీ సభ్యులు బాసటగా నిలిచారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ ఆర్డీవో లోకేశ్వర్ రావును కలిసి గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు.

---

# రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, మే 23 (ప్రభాత సమాచారం)**



వానాకాలం పంటలను సాగు చేసే రైతులకు విత్తనాల డీలర్లు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పలు విత్తనాల దుకాణంలో ఆయన అధికారులతో కలిసి తనిఖీ చేశారు. జిల్లాలో రైతులు పత్తి, సోయాబీన్, కంది పంటలను ఎక్కువ సాగు చేస్తారని, సీజన్ ప్రారంభం నుంచి విత్తనాల పంపిణీ ప్రారంభించాలని పేర్కొన్నారు. కల్తీ విత్తనాల విక్రయాలు జరగకుండా వ్యవసాయ శాఖ, పోలీస్ అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. కల్తీ విత్తనాలు విక్రయించిన దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు కేసులు నమోదు చేస్తామన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు రసీదులను తమ వద్ద భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. రైతులు దళారులను నమ్మి వారి వద్ద విత్తనాలు కొనవద్దని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.

---

# అట్టహాసంగా అమృత్ మిత్ర కార్యక్రమం



**బెల్లంపల్లి, మే 23 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి మున్సిపాలిటీలో అమృత్ మిత్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విమెన్ ఫర్ ట్రీస్ ప్రోగ్రాం నిర్వహించారు. బెల్లంపల్లి మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరైమాట్లాడారు. బెల్లంపల్లి మున్సిపాలిటీలో కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన అమృత్ మిత్ర కార్యక్రమములో భాగంగా విమెన్ ఫర్ ట్రీస్ కార్యక్రమం చేపట్టమన్నారు. స్వయం సహాయక సంఘ సభ్యుల ద్వారా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతల గురించి వివరించారు. మొక్కలు నాటి వాటి బాగోగులు చూసుకునే బాధ్యత కూడా మహిళా సంఘ సభ్యులదే నన్నారు. అందుకు స్వయం సహాయక సంఘానికి ఆర్థిక సహకారం కూడా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్, ఆర్వో ప్రవీణ్, సునిల్, మెప్మా పట్టణ సమన్వయ అధికారి దుర్గయ్య, సీవో కిషోర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సంతోష్, మెప్మా రిసోర్సు పర్సన్లు స్వయం సహాయక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

---



### నకిలీ పత్తి విత్తనాలు

# విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

### తాండూర్ సీఐ కుమారస్వామి

**తాండూర్, మే 23 (ప్రభాత సమాచారం)**

నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని తాండూర్ సర్కిల్ సీఐ కుమారస్వామి అన్నారు. నకిలీ పత్తి విత్తనాలపై పోలీసు, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. నకిలీ విత్తనాలతో భూ సారం కోల్పోయి రానున్న రోజుల్లో పంట దిగుబడి తగ్గుతుందని తెలిపారు. పర్యావరణంపై కూడా ప్రభావం కలుగుతుందన్నారు. నకిలీ విత్తనాలు వాడటం వల్ల రెండు, మూడు క్వింటాళ్లు అధికలాభం వస్తుందని ఆశపడితే పంట నష్టపోతే ప్రభుత్వం నుంచి ఎలాంటి నష్టపరిహారం రాదన్నారు. నకిలీ పత్తి విత్తనాలు ఎట్టి పరిస్థితుల్లో వాడవద్దని, దొంగ చాటున వీటిని పంట పొలాల్లో నాటుతున్నారని సమాచారం వస్తే అక్కడికి వచ్చి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ గ్లైపోసిట్ నకిలీ విత్తనాలతో రైతులకు చర్మ సంబంధిత వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. రైతులు ఫెర్టిలైజర్ దుకాణాల్లో విత్తనాలు తీసుకున్నా తప్పని సరిగా రసీదు తీసుకో వాలన్నారు. అనంతరం తాండూర్ ఎంపీడీవో కార్యాలయం నుంచి ఐబీ కేంద్రం వరకు ర్యాలీ నిర్వహించారు. ఐబీ కేంద్రంలో మానవహారం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. నకిలీ పత్తి విత్తనాలు వాడొద్దు అని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి సుష్మ, ఏపీవో నందకుమార్, ఏఈవోలుశంకర్, ధనలక్ష్మి పాల్గొన్నారు.

## చేతి పంపు మోటర్ ప్రారంభం

**తాండూర్, మే 23 (ప్రభాత సమాచారం)**

మండలంలోని రాజీవ్ నగర్ లో శుక్రవారం చేతి పంపు మోటర్ కు ఎంపీడీవో శ్రీనివాస్, నాయకులు సూరం దామోదర్ రెడ్డి, కాపర్తి సుభాష్ పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా. నాయకులు మాట్లాడుతూ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి గత ఎన్నికల సమయంలో చేతిపం పులకు మోటార్లను ఏర్పాటు చేయించి మంచినీటి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి నెరవేర్చడన్నారు.

---

# నీటి కుంటలో పడి ఇద్దరు చిన్నారులు మృతి



### ఆడుకుంటూ వెలుతుండగా ప్రమాదం - గోవార్‌హెట్టి గ్రామంలో విషాదఛాయలు

**కౌటాల, మే 23 (ప్రభాత సమాచారం)**

కౌటాల మండలం తాటిపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం విషాద ఘటన జరిగింది. తాటిపల్లి గ్రామానికి చెందిన బోయర్ విశ్వనాథ్ కూతురు రాధిక (13), మహారాష్ట్రలోని గడిచిరోల్లి జిల్లా ఎట్టపెల్లి గ్రామానికి చెందిన సెండే హన్సిక (12) ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి మృతి చెందారు. శుక్రవారం బహిర్భూమికని వెళ్లిన ఇద్దరు చిన్నారులు నీటి కోసం కుంటలోకి వెళ్లగా కాలుజారి నీటిలో పడిపోయారు. ఇటీవల కురిసిన వర్షాలకు నీటి గుంటలో నీరు నిలిచి ఉండడంతో ప్రమాదవశాత్తు ఇద్దరు చిన్నారులు అందులో పడి మృతి చెందారు. స్థానికులుకు టుంబీకులకు సమాచారం ఇవ్వడంతో చిన్నారులను కుంటలోంచి బయటికి తీశారు. చిన్నారులు మృతి చెందడంతో తల్లిదండ్రులు, బంధువుల రోధనలు గ్రామస్థుల కంటతడి పెట్టించాయి. వేసవి సెలవుల్లో బంధువుల ఇంటికి వచ్చిన హన్సిక నీటి కుంటలో పడి మృతి చెందడంతో విషాదఛాయలు నెలకొన్నాయి.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను

# వేగవంతం చేయాలి

- అధికారులు సమయానికి విధులు హాజరు కావాలి
- కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్‌మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**భీమారం, మే 23 (ప్రభాత సమాచారం)**

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని భీమారం మండలం పోలంపల్లి, భీమారం, అర్కపల్లి, అంకుసాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అకాల వర్షాల దృష్ట్యా కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని, సన్న రకం వడ్లు విక్రయించిన రైతులకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల అదనపు బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల కోసం తాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైన గోనెసంచులు, టార్పాలిన్లను సమకూర్చడం జరిగిందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేసిన కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. అనంతరం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని తహసిల్దార్ సదానందంతో కలిసి సందర్శించి రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల ప్రక్రియ, ఇందిరమ్మ ఇండ్లు అంశాలను పరిశీలించారు. నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా దరఖాస్తుల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, అర్హులైన లబ్ధిదారులకు నిబంధనల ప్రకారం రాయితీతో కూడిన రుణ సదుపాయం కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రోత్సహించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులకు మాత్రమే వర్తింపచేయాలని, అనర్హులకు అవకాశం ఇవ్వకూడదని తెలిపారు. పథకం అమలులో అవకతవకలు జరిగినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యాలయ అధికారులు, సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలని, వివిధ రకాల ధ్రువపత్రాల జారీ కోసం అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.



## బోధనలో కొత్తదనాన్ని

# అలవర్చుకోవాలి

**నిర్మల్, మే 23 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలలో పాఠాలు బోధించే ఉపాధ్యాయులు బోధన పద్ధతుల్లో కొత్త ఆలోచనలు విధానం అమలు చేయాలని పేర్కొన్నారు. శుక్రవారం నిర్మల్ పట్టణంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను సందర్శించి జీవశాస్త్ర విధానం సైన్స్ తదితరు అంశాలపై బోధన పద్ధతులను వివరించారు. స్కూల్‌లో నిర్మల్ జిల్ రిసోర్స్ పర్సన్స్ గత వారం రోజులు నుండి వృత్యంతర శిక్షణ ఇస్తున్నారు. మానవ శరీరంలోని వివిధ నాడు గుండెలోని గదులు, గుండె పనిచేసే విధానం, గుండెలోని భాగాలు, కిడ్నీలు, కండరాలు పనిచేసే విధానం, కదలికలు గురించి నిర్మల్ జిల్లా జీవశాస్త్రం డీఆర్పీ డీ.మోహన్ రావు, గంగసురేష్, సుభాష్, బాలకృష్ణ, విజయ కుమార్‌లు శిక్షణకి వచ్చిన జీవ శాస్త్రం టీచర్లకు అవగాహన కలిగించారు. డీఈఓ రామరావు, బయోసైన్స్ కోర్సు డైరెక్టర్ మోహన్ పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్, ఎస్పీ



**ఆదిలాబాద్, మే 23 (ప్రభాత సమాచారం)**

బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కలెక్టర్ రాజర్షి షా సూచించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ముస్లిం మతపెద్దలు, మున్సిపల్, పంచాయతీ, పోలీసు అధికారులతో కలిసి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. వచ్చే నెల 7వ తేదీన జరుపుకోనున్న బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని, మసీదు, ప్రతి ఈద్గా దగ్గర పారిశుధ్య చర్యలు తీసుకోవాలని, నీటి సదుపాయాన్ని కల్పించాలని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతున్నదన్నారు. వెటర్నరీ అధికారులు ధ్రువీకరించిన జంతువులను మాత్రమే వినియోగించాలని, వాహనాల్లో తరలించే జంతువులకు అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలు ఉండాలని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. వెస్టేజ్ ట్రాక్టర్‌లో వేసినపుడు దానిపై కవర్ వేసి ఉంచాలని మునిసిపల్ కమిషనర్‌కు సూచించారు. 8 చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని, ఏమైనా సందేహాలు ఉంటే, ఎలాంటి సమాచారం అయినా 100కు కాల్ చేసి నివృత్తి చేసుకోవాలన్నారు. సుప్రీంకోర్టు రోడ్డు భద్రతా కమిటీ ఆదేశాలు - 1988 మోటారు వాహన చట్టంలోని సెక్షన్ 215 ప్రకారం రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతాలలోని ప్రతి జిల్లాకు జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సభ్యులకు సంబంధించి సమావేశం నిర్వచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి, నిర్దేశిత వేగ పరిమితులలో డ్రైవ్ చేయాలన్నారు. సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం లాంటి భద్రతా చర్యలు పాటించాలన్నారు. ట్రావెల్స్ వాహనాలలో పరిమితికి మించొద్దన్నారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నేడు డయల్ యువర్ డీఎం

**నిర్మల్, మే 23 (ప్రభాత సమాచారం)**




నిర్మల్ డిపో పరిధిలో ప్రయాణికుల సూచనలు సమస్యల పరిష్కారం కోసం శనివారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు నిర్మల్ డిఎం పండరీ తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ఫోన్ ద్వారా వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఆర్టీసీ సేవలు ఇతర అవసరాలపై ఏమైనా సమస్యలు సూచనలు ఉంటే 99592 26003 నంబర్ కు కాల్ చేసి సమస్య పరిష్కరించుకోవచ్చని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియం చేసుకోవాలని కోరారు.

# ఎడ్‌బిడ్‌లో భూవివాదంపై విచారణ

**ముథోల్, మే 23 (ప్రభాత సమాచారం)**



ముధోల్ మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో శుక్రవారం భూవివాదంపై భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ అవినాష్ కూమార్‌లు విచారణ జరిపారు. కొంతమంది తన భూమిని ఆక్రమించి ఇండ్లు నిర్మించుకున్నారని బాధితుడు కొందపురం సాయాన్న ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ కు పిర్యాదు చేశారు. దీంతో భూ వివాదం పై సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆర్డీవో, ఎఎస్పీ కీ కమీషన్ ఆదేశించింది. ఇందులో బాగంగా ఆర్డీవో, ఎఎస్పీ గ్రామానికి వెళ్ళి బాధితుడు,తో పాటు భూవివాదంలో సంబందం ఉన్న వారిని కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూమికి సంబంధించిన డాక్యుమెంట్లు లు ఇరువురు అందజేయాలని సూచించారు. వివాదం లో ఉన్న భూమికి కొలతలు నిర్వహించాలని మండల సర్వేయర్ ప్రవీణ్ ను ఆదేశించారు. దీంతో తహాశీల్దార్ శ్రీలత ఆధ్వర్యంలో సర్వేయర్ తోపాటు, ఆర్ఐలు నారాయణ రావు పటేల్, సరస్వతి, రెవెన్యూ సిబ్బంది భూమికి కొలతలు నిర్వహించె పనుల్లో నిమగ్నమయ్యారు. ఈకార్యక్రమంలో సిఐ మల్లేష్, ఎస్ఐ సంజీవ్, పంచాయతీ కార్యదర్శి శివారెడ్డి పాల్గొన్నారు.

## దేవాలయాలకు

# రిజిస్ట్రేషన్ చేయాలి

**ఆదిలాబాద్, మే 23 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా నంగారాభేరి అధ్యక్షుడు జాదవ్ సంజీవ్ నాయక్ శుక్రవారం ఎమ్మెల్యే కోవలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలోని వివిధ గ్రామాల్లో ఉన్న దేవాలయాలనుప్రభుత్వం ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలని కోరారు. అనంతరం ఆలయాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలన్నారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ త్వరలో అన్ని సమ స్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు.





# బాల్య వివాహాల నిర్మూలనకు పటిష్ట చర్యలు

- సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం
- బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి
- సమస్యలను ధైర్యంగా ఎదుర్కొవాలి
- మత్తు పదార్థాలు వినియోగించిన, రవాణా చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 100కు సమాచారం ఇవ్వాలి
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, మే 23 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో బాల్యవివాహాలకు పూర్తి స్థాయిలో నియంత్రించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాల్యవివాహాల నిర్మూలన, లింగ నిర్ధారణ పరీక్షల నిషేధం, మాదక ద్రవ్యాల నిర్మూలన, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారం, ఇసుక అక్రమ రవాణా, మున్సిపల్ అంశాలు, రహదారి భద్రత, రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు పంపిణి తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో బాల్యవివాహాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని సూచించారు. గత రెండు సంవత్సరాలలో జిల్లాలో 29 బాల్య వివాహాలను అడ్డుకున్నట్లు చెప్పారు. బాల్య వివాహాలు జరుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, బాల్య వివాహాలను ప్రోత్సహించినవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తరచూ గ్రామాలను సందర్శిస్తూ మళ్ళీ వివాహం జరపకుండా చూడాలన్నారు. సంబంధిత బాలబాలికలకు మెరుగైన విద్యను అందించాలన్నారు. జిల్లాలో స్కానింగ్ కేంద్రాలు, రోగ నిర్ధారణ పరీక్షల కేంద్రాలను తనిఖీలు చేస్తూ, కేంద్రాలలో పనిచేస్తున్న వారి అర్హత పత్రాలను వైద్య శాఖ అధికారులు సరిచూడాలన్నారు. స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు జరిపే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆర్ఎంపిలు ప్రథమ చికిత్స తప్ప, ఏ ఇతర చికిత్సలను చేయకుండా నియంత్రించాలని ఆదేశించారు. నిర్మల్ జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గంజాయి, నాటు సారా ఇతర నిషేధిత పదార్థాల అక్రమ రవాణాను గుర్తించి, కేసులు నమోదు చేయాలన్నారు. విద్యా సంస్థల 400 మీటర్ల పరిధిలో గుట్కా, సిగరెట్ అమ్మకాలను నిషేధించాలని అన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా విద్యా సంస్థల్లో అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, అధిక ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించాలన్నారు. తరచూ ప్రమాదాలు సంభవించే ప్రదేశాల్లో సూచికల బోర్డులు, వేగ నియంత్రణ చర్యలు ఏర్పాటు చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేసి ప్రమాదాలు నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం కేసుల విచారణ వేగవంతంగా ఉండాలన్నారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపట్టేలా అధికారులను ఆదేశించారు. నకిలీ విత్తనాల విక్రయానికి అడ్డుకట్ట వేయాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎప్పటికప్పుడు ఎరువులు, విత్తనాల దుకాణాలు తనిఖీలు చేయాలనీ అన్నారు. విత్తనాల నాణ్యతపై అనుమానాలు ఉంటే నాణ్యతా పరీక్షలకు పంపాలని, నిషేధించిన విత్తనాలు, పురుగుల మందుల వాడకంపై నిషేధం పకడ్బందీగా అమలు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు, పురుగుల మందులు విక్రయించిన దుకాణదారులు, డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నియంత్రించాలని, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. అక్రమంగా ఇసుక త్రవ్వకాలు చేపట్టినా, నిల్వ ఉంచిన, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత రాకుండా చూడాలన్నారు. గృహ, ఇతర నిర్మాణాల అవసరాలకు రుసుములు చెల్లించి, రసీదులు పొందిన వారికి మాత్రమే ఇసుకను సరఫరా చేయాలన్నారు. అనంతరం ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, బాల్య వివాహాలను నిరోధించడానికి సంక్షేమ, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని అన్నారు. బాల్యవివాహాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామని, త్వరలోనే ట్రాఫిక్, మహిళా పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టామని, ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ మత్తుపదార్థాల వాడకాన్ని పూర్తిగా నిరోధిస్తామని తెలిపారు. గంజా, నిషేదిత మత్తుపదార్థాలు వినియోగించిన, రవాణా చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 100 లేదా 8712659599 నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం గంజా, నిషేదిత మత్తుపదార్థాల నిషేధంపై అధికారులతో కలిసి పోస్టర్లను కలెక్టర్, ఎస్పీ లు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, అదనపు ఎస్పీలు అవినాష్ కుమార్, రాజేష్ మీనా, ఉపేంద్ర రెడ్డి, సంక్షేమ, వైద్యారోగ్య, పోలీసు, అబ్కారీ, ఆర్అండ్‌బి, మున్సిపల్, రెవెన్యూ, వ్యవసాయ, విద్యా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# రైతుల ఖాతాలలో రూ.186 కోట్లు జమ

## అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



**మంచిర్యాల, మే 23 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ శుక్రవారం తెలిపారు. జిల్లాలో 345 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 321 కేంద్రాలు ద్వారా 19,824 మంది రైతుల వద్ద నుండి 1,46,134 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 186 కోట్ల 12 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసిన 108 కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. ప్రతి రోజు 1500 మంది సిబ్బంది, హమాలీలు యజ్ఞంలా పని చేస్తున్నారని, నిత్యం 4 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 358 లారీల ద్వారా 6 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కరీంనగర్‌లోని 68 మిల్లులకు, పెద్దపల్లిలోని 110 మిల్లులకు, జిల్లాలోని 20 మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైతు పండించిన ధాన్యం నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి రోజు దాదాపు 5 కోట్ల రూపాయల నుండి రూ.8 కోట్ల సంబంధిత రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని, అకాల వర్షాల సమయంలో కేంద్రాలలో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను రైతులు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ధాన్యం కొలతలు పరీక్షించి గ్రేడ్ ఎ, సాధారణ రకాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఓ. ఆర్.ఎస్., గోనె సంచులు, టార్పాలిన్లు ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు.




## కలెక్టర్ కార్యాలయానికి బస్సు సదుపాయం

**నిర్మల్, మే 23 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ బస్టాండ్ నుంచి ప్రజల సౌకర్యార్థం కలెక్టరేట్ సమీకృత భవనానికి ప్రతిరోజు బస్సు సర్వీసును ఏర్పాటు చేసినట్టు నిర్మల్ డిఎం పండరీ తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్మల్ బస్టాండ్ నుంచి బయలుదేరి 10 20 నిమిషాల వరకు డిగ్రీ కాలేజ్ మీదుగా కలెక్టరేట్ మహాలక్ష్మి గుడి వరకు ఉంటుందని అన్నారు. సాయంత్రం ఐదు గంటలకు మహాలక్ష్మి ఆలయం నుండి కలెక్టరేట్ మీదుగా నిర్మల్ బస్టాండ్‌కు బస్సు సదుపాయం ఉంటుందన్నారు. మహాలక్ష్మి పథకం వర్తిస్తుందని ఇతరులకు రూ.చార్జీ ఉంటుందని ఆయన వివరించారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

**ముథోల్, మే 23 (ప్రభాత సమాచారం)**

బైంసా మండలం కామన్ గ్రామంలో రైతు భూములకు చెందిన ఎద్దు విద్యుత్ షాక్ తో శుక్రవారం మృతి చెందినట్లు తెలిపారు. పంట చేనులో మేతమేస్తున్న ఎద్దు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద గడ్డి తింటుండగా విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఎద్దు విలువ రూ.లక్ష ఉంటుందని బాధిత రైతు తెలిపాడు.



## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

**మంచిర్యాల, మే 23 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల పట్టణ మార్కెట్ సుందరీకరణ కోసం రూ.78 కోట్లను మంజూరు చేసినందుకు బ్లాక్ కాంగ్రెస్, పట్టణ కాంగ్రెస్ ఆధ్వ ర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం బాణా సంచాకాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు తూముల నరేశ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పీఎస్ఆర్ మంచిర్యాల నడిబొడ్డున 300 కోట్లతో సూపర్ స్పెషాలిటి, మా తా శిశు ఆసుపత్రిని నిర్మిస్తున్నారని, పేద మధ్య తరగతి విద్యార్థుల కోసం దండేపల్లి మండలంలో నాలుగువేల మంది విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ రెసిడన్షియల్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నారని, నియోజకవర్గంలో 230 స్కూళ్లలో రూ.30కోట్లతో ఆధునీకరణ పూర్తి చేశామని, 11 కోట్లతో మహాప్రస్థానం నిర్మించారని, మం చిర్యాల రాలవాగు చుట్టూ 250 కోట్లతో కరకట్ట నిర్మాణ పనులు మొదలు పె ట్టారన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి, మాజీ చైర్మన్ వేణు, మాజీ యూత్ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, నాయకులు సిరి పురం రాజేశ్, పెంట రజిత, హేమలత, బానేష్, ఖలీద్, జలీల్, దేగబాపు పాల్గొన్నారు.



## కలెక్టర్‌ను కలిసిన ఆత్మ కమిటీ చైర్మన్

**నిర్మల్, మే 23 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన రాంరెడ్డి కలెక్టర్ అభిలాష అభినవ్‌ను కలిశారు. ఆయనతోపాటు నిర్మల్ జిల్లా గ్రంథాలయాల చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, నిర్మల్ బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీంరెడ్డి, ఆనంద్ రావు పటేల్‌లు ఉన్నారు.



# రాజీవ్ యువ వికాసం స్కీంలో గందరగోళం

**బజార్‌హత్నూర్, మే 23 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ రుణాల కోసం నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకోమని ప్రకటన విడుదల చేసిన విషయం విధితమే. దీంతో మండలంలోని 30 గ్రామ పంచాయతీల నుంచి రాజీవ్ యువ వికాసం రుణాల కోసం 2150 ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోగా అందులో నుంచి ఎస్సీలు 475, ఎస్టీలు, 871, బీసీలు 759, ఈబీసీలు 12, మైనారిటీలు 32, క్రిస్టియన్ మైనార్టీ ఇద్దరు దరఖాస్తులు చేసుకున్నారు. అయితే నిరుద్యోగులకు ప్రభుత్వం ఒక పక్క సిబిల్ స్కోర్ అంటు కొర్రి పెడితే మరో పక్క బ్యాంకర్లు 50 వేల వరకే రుణం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం అని, అది కూడా అన్ని విధాలుగా అర్హత ఉన్న వారికే ఇస్తామనే వాదనలు జోరుగా వినిపిస్తున్నాయి. అయితే 50 వేలకు పైగా రుణం కోసం దరఖాస్తులు చేసుకున్న వారి పరిస్థితి ఏంటి అని దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు అయోమయంలో పడ్డారు. ఎలాంటి ఉద్యోగ భృతి లేక తిరుగుతున్న యువతకు స్వయం ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం రాజీవ్ యువ



వికాసం కింద దరఖాస్తులు చేసుకోవాలని ఆశకల్పించి ఆశలపై అటు ప్రభుత్వం, ఇటు బ్యాంకర్లు నీళ్లు చల్లడంతో సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతున్నది. ఇది పని చేసే ప్రభుత్వం కాదని, మాటలతో కాలయాపన చేసే ప్రభుత్వం అని నిరుద్యోగులు మండిపడుతున్నారు.



## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**నిర్మల్, మే 23 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల రైతులు పంట కల్లాల్లో వేసుకున్న ధాన్యం తడిసిపోయినందున దాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం దిల్వార్పూర్ మండలంలోని వార్ధాన్యం కొనుగోలు కేంద్రాలు సందర్శించి తడిసిన ధాన్యం రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రం తీసుకువచ్చిన ధాన్యం సరైన సమయంలో భూకం వేయకపోవడం రూపం వేసిన ధాన్యాన్ని గోదాములకు తరలించకపోవడం వలన రైతులకు నష్టం జరిగిందని ఇది ప్రభుత్వ వైఫల్యం కావడంతో రైతులకు న్యాయం చేయవలసిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. దిలావర్‌పూర్ మండల కేంద్రంలో రైతులు సాగుచేసిన పామ్ ఆయిల్ రైతుల చేతికి రావడంతో కోతలను నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన రైతు వీరేష్ తోటలో ప్రారంభించి రైతులకు మార్కెట్ సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## అంబలి దాతను సన్మానించిన అల్లోల



**నిర్మల్, మే 23 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలో వేసవికాలంలో పాకాల రామచంద్ర గీత దంపతులు చేపట్టిన అంబలి కేంద్రం ముగియడంతో శుక్రవారం మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి వారిని అభినందించారు. కార్యక్రమంలో పివి రమణా రెడ్డి పిఏసిఎస్ చైర్మన్, దశరథ రాజేశ్వర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, భూమేష్ మాజీ వైస్ ఎంపీపీ, ప్రదీప్ మాజీ కౌన్సిలర్, శ్రీనివాస్ పిఏ, రాజు మాజీ సర్పంచ్, మల్లేష్ మాజీ సర్పంచ్, అనుముల భాస్కర్ నిర్మల్ జిల్లా బీసీ నాయకులు, పూదరి సాయి కృష్ణ, వినయ్, సాయన్న, రాఘవేంద్ర తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెరగాలి

**ముథోల్, మే 23 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచే విధంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు మరింత కష్టపడి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించాలని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం భైంసా పట్టణంలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను సందర్శించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు చదువుకోవడం వలన సమాజంలో అభివృద్ధి సాధ్యమవుతుందని ఉపాధ్యాయులు పేద పిల్లలకు సులభైరమైన పద్ధతిలో విద్యాబోధన నిర్వహించాలని సూచించారు. డీఈవో రామారావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి



**కోటపల్లి, మే 23 (ప్రభాత సమాచారం)**

వర్షాలు ప్రారంభమవుతున్న దృష్ట్యా ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ మోతిలాల్ అధికారులకు సూచించారు. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం బొప్పారం సర్వాయిపేట గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. వర్షాలు కురుస్తున్నందున కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులను ఇబ్బందులు గురి చేయవద్దని, సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఆయన వెంట తహసీల్దార్ రాఘవేంద్రరావు, డిప్యూటీ తహసీల్దార్ నవీన్, అధికారులు పాల్గొన్నారు.

## తడిసిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

### ఎమ్మెల్యే అనిల్ జాదవ్ డిమాండ్



**నేరడిగొండ, మే 23 (ప్రభాత సమాచారం)**

ఇటీవల కురిసిన వర్షాలతో వరి, జొన్న పంటలు తడిసాయని, రైతులు నష్టపోకుండా ప్రభుత్వం తడిసిన పంటలను కొనుగోలు చేయాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేరడిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ కేంద్రంలో కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా జొన్నలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందొద్దని, తడిసిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ తరపున ఒత్తిడి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. వీరి వెంట మాజీ ఎంపీపీలు రాథోడ్ సజన్, తుల శ్రీనివాస్, ప్రీతం రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ నానక్ సింగ్, మాజీ ఉప సర్పంచులు దేవేందర్ రెడ్డి, శిరీష్ రెడ్డి, కృష్ణ రెడ్డి, సురేందర్ యాదవ్, ప్రశాంత్, మండల నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రంథాలయ పార్ట్‌టైం స్వీపర్స్ సమస్యలు పరిష్కరించాలి

**తాండూర్, మే 23 (ప్రభాత సమాచారం)**

గ్రంథాలయ పార్ట్ టైం స్వీపర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర గ్రంథాలయ డైరెక్టర్ శ్రీహరిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డైరెక్టర్ తమ సమస్యలను సానుకూలంగా విని త్వరలోనే రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్‌తో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ పార్ట్ టైం స్వీపర్స్ రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్, ప్రధాన కార్యదర్శి మధు, కోశాధికారి మధుసూదన్, సహాయ కార్యదర్శులు సయ్యద్ సలీం, చెరుకుపల్లి స్వామి, కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల పార్ట్ టైం స్వీపర్స్ తదితరులు పాల్గొన్నారు.

## టీబీ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేద్దాం

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఉట్నూర్, మే 23 (ప్రభాత సమాచారం)**

ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధి నివారణకు కృషి చేయాలని,ఈ వ్యాధిని అరికట్టాలంటే వ్యాధి సోకిన వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైద్య శాఖ సిబ్బందితో కలిసి టీబీ ముక్త భారత్‌కు సంబంధించిన గోడ పత్రులను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా టీబీ కంట్రోలర్ అధికారిణి డాక్టర్ సుమలత, జిల్లా టీబీ కో-ఆర్డినేటర్ జాదవ్ సుదర్శన్, టీబీ సూపర్‌వైజర్లు వెంకటేశ్వర్, అంబారావు ల్యాబ్ టెక్నీషియన్ వేణు పాల్గొన్నారు.





## విమర్శ చేసే ముందు కేటీఆర్ ఆత్మ విమర్శ చేసుకోవాలి

**నిర్మల్, మే 23 (ప్రభాత సమాచారం)**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సీనియర్ నేత, మాజీ మంత్రిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెండ్ కేటీఆర్ చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్ రెడ్డి, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రమణారెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బీఆర్ఎస్ నేతల కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని ఉద్దేశపూర్వకంగా కించపరిచే విధంగా మాట్లాడడం తగదన్నారు. కేసీఆర్ కంటే ముందు ఇంద్రకరణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉండి 42 మంది ఎమ్మెల్యేలతో తెలంగాణ కోసం కొట్లాడిన విషయాన్ని కేటీఆర్ గుర్తించుకోవాలన్నారు. తమ నాయకుడికి పార్టీలో గౌరవం లేదని కేటీఆర్ వ్యాఖ్యానించడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులుగా ఆయనకు ఎప్పుడు గౌరవం ఉందని, పదేళ్లుగా మంత్రి పదవి గౌరవంతో దక్కిందన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇంద్రకరణ్ రెడ్డికి రెడ్డికి పెరుగుతున్న ఆదరణను చూడలేక కేటీఆర్ అనవసరమైన విమర్శలు చేస్తున్నారని అన్నారు.

## ప్రగతి చక్ర అవార్డులు

**నిర్మల్, మే 23 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ ఆర్టీసీ డిపోలో శుక్రవారం ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ ఏర్పాటు చేశారు. జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఎప్రిల్ నాలుగు నెలలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన 20 మంది ఉద్యోగులకు డిపోమేనేజర్ కే.పండరి శాలువలతో సత్కరించి ప్రశంషా పత్రాలు అందచేశారు. బస్సుకు వచ్చే ఆదాయం కంటే ఎక్కువ ఆదాయం తెచ్చిన కండక్టర్లకు,డీజిల్ ఆయిల్ పొదుపు చేసిన డ్రైవర్లకు ఈ గౌరవం దక్కింది.మిగితా ఉద్యోగులు కూడా వీరిలాగే ఆయిల్ పొదుపు పాటించి మంచి ఆదాయం తీసుకు వచ్చి డిపోను అభివృద్ధి బాటలో నడుపుతారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# గ్రామపాలన అధికారి పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి



## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మే 23 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ఈ నెల 25వ తేదీన ఉదయం 10.30 గం౹ఎల నుండి మధ్యాహ్నం 1.30 గం౹ఎల వరకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగనున్న గ్రామపాలన అధికారి పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష నిర్వహణలో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జవాబు పత్రాల తరలింపు, స్ట్రాంగ్ రూమ్, పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షించాలని, పరీక్ష రోజున ఉదయం పరీక్షా కేంద్రాన్ని సందర్శించి అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టాలని, వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్యులు, సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, హెల్త్ కిట్లు, ఓఆర్ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య నిర్వహణ, మంచిర్యాల మండల తహశిల్దార్ ఆధ్వర్యంలో జె.ఎన్.టి.యు. నుండి పోలీసు శాఖ సమన్వయంతో పరీక్ష సామాగ్రి తీసుకువచ్చి పోలీసు భద్రత మధ్య ఉంచాలని తెలిపారు. ముఖ్య పర్యవేక్షకుల ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రంలో అభ్యర్థులు కూర్చునే విధానం, వెలుతురు, పారిశుద్ధ్యం, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు పర్యవేక్షించాలని, సరిపడా సిబ్బందిని నియమించుకోవాలని, నిబంధనల ప్రకారం పరీక్షా సామాగ్రిని తీసుకోవాలని, జవాబు పత్రాల సీలింగ్, లేబులింగ్, ప్యాకింగ్ ప్రక్రియను పరీక్షల పరిశీలకుల సమక్షంలో పూర్తి చేసి జిల్లా కలెక్టర్కు నివేదిక అందించాలని తెలిపారు. పరిశీకులు, సిట్టింగ్ స్క్వాడ్ సమన్వయంతో పరీక్ష కేంద్రం నియంత్రణ, అభ్యర్థులకు సంబంధించిన ఎంప్లాయి ఐ.డి., హాల్ టిక్కెట్‌లను క్షుణ్ణంగా పరిశీలించాలని, పరీక్ష నియమ, నిబంధనలను పకడ్బంధీగా అమలు చేయాలని, అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో పరీక్ష తేది, సమయం, పరీక్ష కేంద్రం, నిబంధనలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో నిర్వహించే పరీక్షకు 155 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని, పరీక్ష సమయంలో పరీక్షా కేంద్రం సమీపంలో సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. అమలు చేయడం జరుగుతుందని, 5 మంది కంటే ఎక్కువ మంది గుంపుగా ఉండకూడదని, పరీక్షా కేంద్రం సమీపంలో జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష రోజున 10 గం?ల లోపు పరీక్షా కేంద్రంలో ఉండాలని, 10 గం?ల తరువాత ఎవరిని అనుమతించడం జరుగదని, మొబైల్ ఫోన్, టాబ్లెట్స్, పెన్ డ్రైవ్స్, బ్లూటూత్ పరికరాలు, చేతిగడియారాలు, కాలిక్యులేటర్స్, లాగ్ టేబుల్స్, వాలెట్లు, పర్సులు, నోట్స్, చార్ట్స్, లూస్ షీట్స్, రికార్డింగ్ పరికరాలు, హ్యాండ్బ్యాగ్స్, జోలాస్, పౌచెస్, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగదని, పరీక్షా కేంద్రం వద్ద ఎలాంటి క్లాక్ రూమ్ / స్టోరేజ్ సదుపాయం కల్పించడం జరుగదని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష ముందు రోజు తమ పరీక్షా కేంద్రాన్ని సందర్శించాలని తెలిపారు. అభ్యర్థులు బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్స్, హాల్టిక్కెట్, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు లను మాత్రమే తమ వెంట తెచ్చుకోవాలని తెలిపారు. జిల్లాలో గ్రామపాలన పరీక్షను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.



## కార్మికులకు అన్యాయం చేస్తున్న గుర్తింపు సంఘం

**ఆసిఫాబాద్, మే 23 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి ఏరియాలో కార్మికులపై అధిక పనిభారం మోపుతున్నా.. కనీసం స్పందించకుండా గుర్తింపు సంఘం కార్మికులకు అన్యాయం చేస్తోందని హెచ్ఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు పత్తెం రాజాబాబు అన్నారు. కైరిగూడ ఓసీపీలో శుక్రవారం హెచ్ఎంఎస్ నాయకులు పర్యటించి కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మేనేజర్ శంకర్ను కలిసి వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ ఏరియాలో ఐఈడీ ప్రకారం కార్మికుల సంఖ్య తక్కువగా ఉందని, విరమణ పొందిన వారి స్థానంలో కొత్తవారిని నియమించడం లేదన్నారు. ఇచ్చిన హామీలు మర్చి పోయి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ కార్మికులకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. ఈపీ ఆపరేటర్లు ఏ గ్రేడ్ వాహనాలు నడుపుతున్నందున ఖాళీలతో సంబంధం లేకుండా ఏ గ్రేడ్ పదోన్నతులు కల్పించాలన్నారు. ఓసీపీలో టెక్నీషియన్ల కొరతను నివారించాలని, బదిలీపై వచ్చిన సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్లకు ఆర్థికనష్టం జరగకుండా బేసిక్, కేటగిరీ ప్రొటెక్షన్ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఏరియా ఆర్గనైజర్ ఇనూష్, ఫిట్ కార్యదర్శి రామకృష్ణ, ఎస్అండ్పీసీ ఫిట్ కార్యదర్శి శ్రీనివాస్ అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి కిష్టస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



**చింతలమానేపల్లి, మే 23 (ప్రభాత సమాచారం)**

ధాన్యం కొనుగోలు చేయాలని శుక్రవారం రైతులు రోడ్కెక్కారు. సిర్పూర్(టి) మండలంలోని పారిగాం గ్రామస్తులు సిర్పూర్ (టి)- కౌటాల ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. చింతలమానేపల్లి మండలం రవీంద్రనగర్‌లో వరిధాన్యం బస్తాలను రోడ్డుపై వేసి రైతులు ఆందోళన నిర్వహించారు. ఆరు రోజులుగా రవీంద్రనగర్ కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయడం లేదన్నారు. కాంటా చేయకపోవడంతో నిల్వ ఉంచిన వడ్లు వర్షానికి తడుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. **సిర్పూర్‌లో...** అకాల వర్షాలకు తడిసిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే పాల్వాయి డిమాండ్ చేశారు. కొనుగోళ్లలో జాప్యాన్ని నిరసిస్తూ కౌటాల- కాగజ్‌నగర్ ధాన రహదారిపై ముత్తంపేట వద్ద తడిసిన ధాన్యాన్ని పోసి శుక్రవారం రైతులు చేపట్టిన రాస్తారోకోకు సంఘీభావం తెలిపారు.



# కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం వెంటనే తరలించాలి



**జైపూర్, మే 23 (ప్రభాత సమాచారం)**

అకాల వర్షాల దృష్ట్యా వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన కేటాయించిన ప్రకారం రైసు మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ముదిగుంట, జైపూర్, శెట్పల్లి, కుందారం, వేలాల, కిష్టాపూర్ , పౌనూరు గ్రామాల్లోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ వనజారెడ్డితో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుంచి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు. అకాల వర్షాలు కురుస్తున్న దృష్ట్యా కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైసు మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. కేంద్రాల్లో రైతులకు నీడ, తాగునీరు, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైన గోనె సంచులు, టార్పాలిన్‌లను సమకూర్చడం జరిగిందన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైసుమిల్లులకు తరలించాలన్నారు. నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేసిన కేంద్రాలను మూసివేశామన్నారు. కేంద్రాల నిర్వహకులు హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని, హమాలీల సమయానికి అనుగుణంగా ధాన్యాన్ని లారీల్లో నింపి తరలించాలన్నారు. ఐకేపీ ఏపీఎం రాజ్‌కుమార్ ఉన్నారు.

# ఉపాధ్యాయులే నవ సమాజ నిర్మాతలు

**లక్ష్మణచాంద, మే 23 (ప్రభాత సమాచారం)**

ఉపాధ్యాయులు నవ సమాజ నిర్మాతలని డీఈవో రామారావు అన్నారు. మండలంలోని వడ్యాల్ ఉన్నత పాఠశాలలో, ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలను గురువారం పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలని, తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగించాలని సూచించారు. విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలని తెలిపారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) బోధనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఎంఈవోలు ఆర్. అశోక్ వర్మ, ప్రేమ్ సాగర్, మండల రిసోర్స్ పర్సన్లు అర్చన, శివరాణి, మోహన్, చంద్రమోహన్, తేజ, సాయన్న, గంగాధర్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు మహేందర్, సుధాకర్, డీఆర్పీలు తిరుమలేశ్, సుజాత, సీఆర్పీలు కవిత పాల్గొన్నారు.

# రిమ్స్ ఆస్పత్రిని సందర్శించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఆదిలాబాద్, మే 23 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని రిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిను శుక్రవారం రాత్రి ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ గారు సందర్శించారు. ఈ సందర్భంగా వార్డుల్లో కలియ తిరుగుతూ చికిత్స పొందుతున్న పలువురు రోగులను పరామర్శించారు. చికిత్స పొందతున్న రోగులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.డాక్టర్లు ఎప్పటికప్పుడు రోగులను పరిశీలిస్తూ ఉండాలని సూచించారు.మెరుగైన వైద్యాన్ని అందించాలని ఆదేశించారు.








## క్యాన్సర్ రోగికి ఆర్థిక సహాయం అందజేత

**ఇంద్రవెల్లి, మే 23 (ప్రభాత సమాచారం)**

మండలంలోని వాల్గొండ గ్రామానికి చెందిన పెందుర్ గంగారాం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ సందర్భంగా గంగారాం కుటుంబ సభ్యులు వెడ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ గారిని శుక్రవారం కలసి చికిత్స నిమిత్తం సహాయం కోరగా స్పందించిన ఎమ్మెల్యే 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో వెడ్మ ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ కోరేంగ అక్షయ్, తదితరులు ఉన్నారు.

## నూతన పరిస్థితులకు అనుకూలంగా బోధించాలి

**కుభీర్, మే 23 (ప్రభాత సమాచారం)**

నూతన పరిస్థితులకు అనుకూలంగా విద్యార్థులకు విద్యను బోధించాలని ఎంఈఓ విజయ్‌కుమార్ అన్నారు. కుభీర్ హైస్కూల్‌లో జరుగుతున్న ఐదు రోజుల శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుడు నిత్యం నేర్చుకుంటూ విద్యార్థులకు బోధించినట్లయితే మంచి విద్య అందుతుందన్నారు. శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలను తరగతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలన్నారు.



## గంజాయి సాగుచేస్తే
# ప్రభుత్వ పథకాలు కట్

- మాదకద్రవ్యాల కేసులలో జిల్లాలో ఇప్పటి వరకు 90 మంది అరెస్ట్
- యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు
- ఎలాంటి సమాచారానైన 'మెసేజ్ యువర్ ఎస్పీ' వాట్సప్ 8712659973 నెంబర్‌కు సమాచారం ఇవ్వచ్చు
- గంజాయిని అరికట్టేందుకు యాంటీ డ్రగ్ కమిటీల ఏర్పాటు
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్..



**ఆదిలాబాద్, మే 23 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో మాదక ద్రవ్యాలను ఉక్కు పాదంతో అణివేసేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పోలీసులు గంజాయి, మాదకద్రవ్యాలను కట్టడి చేస్తున్నారని, గంజాయి సాగు చేసేవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎలాంటివి అందకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటూ జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పించినట్లు తెలిపారు. తాజాగా భీంపూర్ మండలం తాంసి (కె) గ్రామంలో మంచికంటి అశోక్, ఓంకార్‌ల వ్యవసాయ భూమిలో గంజాయి మొక్కలు సాగు చేస్తున్నారన్న పక్క సమాచారంతో శుక్రవారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. 30 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకొని వారి ఇద్దరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపడం జరిగిందని ఎస్పీ తెలిపారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా గంజా యి ని అరికట్టడానికి జిల్లా పోలీసు సిబ్బంది, షీ టీం సిబ్బంది ప్రత్యేకంగా గ్రామీణ పోలీసు మీకోసం కార్యక్రమాల నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నారన్నారు. ప్రజలు మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రత్యేక చర్యలను తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఇప్పటి వరకు జిల్లాలో దాదాపు 50 గంజాయి కేసులు నమోదు కాగా, అందులో 107 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. ఇప్పటి వరకు 90 మంది అరెస్టు అయ్యారని వారి వద్ద నుండి దాదాపు 26 కిలోల ఎండు గంజాయి, 230 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. గంజాయిని అరికట్టేందుకు ప్రత్యేకంగా కళాశాలలో, పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పోలీసులతో కలిసి యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా గంజాయిని సేవించడం, పండించడం, వ్యాపారం చేయడం లాంటివి నిషేధం అని, వాటిని నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకొంటు, జిల్లాలో గంజాయిని రూపుమాపడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో గంజాయిని సేవించిన వారిని పట్టుకునేందుకు ప్రత్యేకంగా గంజాయి కిట్లను ఉపయోగిస్తు



పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి సమాచారానైన 'మెసేజ్ యువర్ ఎస్పీ' కార్యక్రమంలో భాగంగా వాట్సప్ ద్వారా 8712659973 నెంబర్‌కి అందించవచ్చని, ఈ నెంబర్ జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో ఉంటుందన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆయన తెలిపారు.

---



### ఉపాధ్యాయ శిక్షణను
## పరిశీలించిన అడిషనల్ డైరెక్టర్

**మంచిర్యాల, మే 23 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గర్మిళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, ముల్కల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాలను మోడల్ స్కూల్ ఆడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసాచారి శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మకమైన విద్య అందించడంలో పాఠశాల హెచ్ఎంలు కీలకపాత్ర పోషించాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో అమలు చేయాలని సూచించారు. డీఈవో యాదయ్య మాట్లాడుతూ పరిసరాల విజ్ఞానాన్ని వివిధ రకాల చిత్రాలు, కృత్యాలు, వీడియోలు వినియోగిస్తూ బోధన చేయాలన్నారు. విద్యా సంవత్సరం ఆరంభంలోగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా కృషి చేస్తూ ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు.

## వర్షం నీరు నిలవకుండా చర్యలు

**మందమర్రి, మే 23 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని రామన్ కాలనీ కోల్ బెల్ట్ రహదారిపై వర్షం నీరు నిలవకుండా మున్సిపల్ అధికారులు శుక్రవారం చర్యలు చేపట్టారు. పట్టణంలో ఇటీవల కురిసిన వర్షానికి రామన్ కాలనీలోని కోల్ బెల్ట్ రహదారిపై వర్షం నీరు నిలిచి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వర్షం నీరు నిలవడం మూలంగా పట్టణ వాసులు పాత బస్టాండ్ నుండి మార్కెట్ వైపు వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షం కురిసినప్పుడల్లా ఇబ్బందులు తప్పడం లేదని సమస్యను వెంటనే పరిష్కరించాలని పట్టణ ప్రజలు అధికారులను కోరగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాయలింగు రామన్ కాలనీలో వర్షం నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది కోల్ బెల్ట్ రహదారి మధ్యలో ఉన్న డివైడర్ కింది భాగంలో గోయి తీసి పైపు లైన్ ద్వారా వర్షం నీరు బయటికి వెళ్లేలా ఏర్పాట్లు చేశారు. రామన్ కాలనీలో వర్షం నీరు నిలవకుండా చర్యలు చేపట్టడంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# బెదిరింపులకు పాల్పడుతున్న ఇద్దరి అరెస్టు

**ఇంద్రవెల్లి, మే 23 (ప్రభాత సమాచారం)**

బెదిరింపులకు పాల్పడుతున్న ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఉట్నూర్ సీఐ మొగిలి తెలిపారు. ఏజెన్సీ ప్రాంతమైన ఇంద్రవెల్లి మండల కేంద్రంలో చంపత్ రావు నిర్మించిన వాణిజ్య నిర్మాణంపై మెస్రం ఆనందరావు, గవండే బిపిన్ కుమార్ 2023లో ఐటీడీఏ కోర్టులో ఫిర్యాదు చేశారన్నారు. చంపత్ రావును కలిసి ఫిర్యాదును వెనక్కి తీసుకునేందుకు రూ.2లక్ష లు వసూలు చేశారని, ఇంద్రవెల్లి పబ్లిక్ స్కూల్ యజమాని వద్ద అదే సంవత్సరంలో రూ. 2లక్షలు వసూలు చేసినట్లు తమ దర్యాప్తులో తేలిందని సీఐ తెలిపారు. ఈ ఇరువురు నిందితులు ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనేతరులందరినీ కలిసి తమకు రూ.20లక్షల ఇవ్వాలని, లేనిపక్షంలో ఐటీడీఏ కోర్టులో కేసులు నమోదు చేయిస్తామని బెదిరింపులకు పాల్పడినట్లు పేర్కొన్నారు. ఆనందరావుతో పాటు ఇంద్రవెల్లిలోని మరికొంత మంది గిరిజనేతరులకు నోటీసులు పడం జరిగిందని తమ విచారణలో బహిర్గత మైందన్నారు. ఇరువురిని గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

# అన్నదాతపై వరుణుడి కన్నెర్ర

**ఆదిలాబాద్ ప్రతినిధి, మే 23 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు రైతులను నిలువునా ముంచింది. భారీ వర్షం కారణంగా కల్లాల్లో ఉన్న ధాన్యం మొత్తం నీటిపాలుకాగా అపార నష్టం వాటిల్లింది. ఓ వైపు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించి, రైతుల నుంచి ధాన్యం సేకరి స్తున్నా, వరుణుడి భారి నుంచి రైతు తప్పించుకో లేకపోయాడు. వరి, మొక్కజొన్న కల్లాల్లో ఆరబోసిన ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది. చేతిక వచ్చిన పంట నీళ్లపాలు కావడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంట ప్రకృతి వైపరీతం కారణంగా నీటిపాలుకాగా, రైతులకు కోలుకోలేని విధంగా నష్టాన్ని కలిగించింది. అలాగే మామిడి సైతం అకాల వర్షాలకు పెద్ద మొత్తంలో నేలరాలడంతో రైతులకు భారీ నష్టాన్ని మిగిల్చింది. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**దిగుబడి వచ్చినా చేతికిరాని పంట...**

జిల్లాలో గత సంవత్సరం యాసంగిలో 2లక్షల 28 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రాగా, ఈ సీజన్‌లో లక్షా 21,702 ఎకరాల్లో వరి పంట సాగైంది. ఇందులో దొడ్డు రకం లక్షా 14,774 ఎకరాలు కాగా, సన్న రకం 6928 ఎక రాల్లో సాగు చేయగా, 3,40,301 మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నారు. ఇందులో దొడ్డు రకం 3,23,639 మెట్రిక్ టన్నులు కాగా, సన్నరకం ధాన్యం 16,662 మెట్రిక్ టన్నులు వస్తుం దని భావిస్తున్నారు. అయితే ఊహించని రీతిలో అకాల వర్షాలు కురవడంతో పంట నీళ్లపాలైంది. ధాన్యం తడ వకుండా రైతులు టార్పాలిన్, పాలిథిన్ కవర్లు కప్పి, తగు జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ భారీ వర్షం కురవ డంతో మొత్తం తడిసి ముద్దయింది. కల్లాల్లో ఉన్న ధా న్యం బస్తాలు పూర్తిగా నీటిలో తడిసిపోయాయి.

**చేతికి వచ్చిన పంట వర్షార్పణం...**

గత నెల 30 నుంచి ఈ నెల 6వ తేదీ వరకు కురిసిన అకాల వర్షాల కారణంగా చేతికి వచ్చిన పంట వర్షార్పణం అయింది. ఆయా మండలాల్లో 490 రైతులకు సంబంధించిన 862 ఎకరాల్లో పంట పూర్తిగా తుడిచి పెట్టుకుపోయింది. మొత్తంగా 2 లక్షలపై చిలుకు మెట్రిక్ టన్నుల ధాన్యం నీటిపాలైనట్లు అంచనా. అలాగే మామిడి పంటకు సంబంధించి మంచిర్యాల జిల్లా నెన్నెల, జైపూర్, భీమారం, బెల్లంపల్లి, తాండూరు, మందమర్రి మండలాల్లో రైతులకు తీరని నష్టం వాటిల్లింది. ఆయా మండలాల్లోని 1814 మంది రైతులకు సంబంధించిన 3713 ఎకరాల్లో మామిడి పంట నేలరాలింది.

**వేగం పుంజుకున్న కొనుగోళ్లు...**

అకాల వర్షాల కారణంగా అన్నదాతకు అపార నష్టం వాటిల్లడం, మరిన్ని అకాల వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో అప్రమత్తమైన అధికారులు ధాన్యం కొను గోళ్లలో వేగం పెంచారు. జిల్లాలో ఏర్పాటు చేయాలనుకున్న 361 కొనుగోలు కేంద్రాలకు గాను నేటికి 345 ప్రారంభించి కొనుగోళ్లు వేగవంతం చేశారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోకుండా వెంట వెంటనే కాంటా వేసేలా చర్యలు తీసుకుంటున్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని సైతం ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించి నిలువ చేస్తున్నారు. అయినప్పటికీ అధికారులు అంచనా వేసిన ప్రకారం యాసంగి సీజన్‌లో 3,40,301 మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తుంది. అందులో ప్రైవేటు మార్కెట్‌లో విక్రయించడం, తాలు, తప్ప పోను కనీసం రెండు లక్షల పైచిలుకు మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించాల్సి ఉంది. అకాల వర్షాలకు ధాన్యానికి పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లింది.

# దరఖాస్తుల ఆహ్వానం

**మంచిర్యాల, మే 23 (ప్రభాత సమాచారం)**

కాళేశ్వరం జోన్‌లో గల ఆసిఫాబాద్, కొమురం భీమ్, మంచిర్యాల, పెద్దపల్లి, ములుగు, భూపాలపల్లి జిల్లాల లోని 25 తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో (బాలురు, బాలికలు) ఆంగ్ల మాధ్యమంలో బోధన చేయడం కొరకు తాత్కాలిక పద్ధతిన బోధన సిబ్బంది ఎంపిక కొరకై అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కాళేశ్వరం జోనల్ అధికారి హెచ్. అరుణ కుమారి శుక్రవారం తెలిపారు. కాళేశ్వరం జోన్ పరిధిలోని కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లోని సైన్స్, ఆర్ట్స్ కళాశాలల్లో ఖాళీలకు తాత్కాలిక పద్ధతిన తెలుగు, హిందీ, ఇంగ్లీష్ (లాంగ్వేజెస్) జూనియర్ లెక్చరర్/పిజిటి/టీజీటీతో పాటు హెల్త్ సూపర్వైజర్/పిఈటి/పిడిల ఎంపికకు ఈ నెల 29న, కోర్ సబ్జెక్టులైన మ్యాథమెటిక్స్, సైన్స్, సోషల్, లైబ్రేరియన్ సబ్జెక్టులకు ఈ నెల 30న మంచిర్యాల జిల్లా జైపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల / కళాశాల (బాలుర)లో, ములుగు, భూపాలపల్లి జిల్లాల పరిధిలో గల ఖాళీలకు ములుగు జిల్లా జాకారం సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల (బాలుర)లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం బోధన డెమోలు ఉంటాయన్నారు. జూనియర్ లెక్చరర్, పీజీటీ పోస్టులకు యుజీసీ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి కనీసం 50 శాతం మార్కులతో సంబంధిత సబ్జెక్టులో పీజీ, డిగ్రీతో పాటు బీఇడీ అర్హత ఉండాలని, టీజీటీ పోస్టులకు యుజీసీ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి బీఎస్సీ, బీకాం, బీఏ డిగ్రీలో కనీసం 50 శాతం మార్కులతో పాటు, బి.ఇడి అర్హత కలిగి ఉండాలన్నారు. అలాగే పీఈటీ /పీడీ పోస్టులకు యుజీసీ-పీఎడ్, బీపీఎడ్, ఎంపీఎడ్ అర్హత కలిగి 50 శాతం మార్కులకు తగ్గకుండా ఉండాలన్నారు. హెల్త్ సూపర్వైజర్ పోస్టులకు జనరల్ నర్సింగ్, జీఎన్ఎం లేదా బీఎస్సీ (నర్సింగ్) డిగ్రీ ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి కలిగి ఉండాలన్నారు. రెసిడెన్షియల్ విద్యా బోధన పట్ల అవగాహన, ఆసక్తి గల అభ్యర్థులు సమీప సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఈ నెల 24 నుంచి 27 వరకు పూర్తి బయోడేటా తో పాటు, ధృవ పత్రాల జిరాక్స్ కాపీలు జత పరచి దరఖాస్తు చేసుకో వాలని కోరారు. బాలికల విద్యాలయాలలో పనిచేయడానికి స్త్రీ అభ్యర్థులు మాత్రమే అర్హులని, జూనియర్ లెక్చరర్ల వేతనం రూ. 23,400, పీజీటీ/టీజీటీ వేతనం 18,200 రూపాయలు ఉంటుందని, ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.





# నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం

**- ప్రభుత్వం గుర్తించిన విత్తనాలే విక్రయించాలి - విత్తనాలు, ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు**
**- బీటీ-3 ప్రత్తి విత్తనాలకు అనుమతి లేదు - కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్, మే 23 (ప్రభాత సమాచారం)**
నకిలీ, నిషేధిత విత్తనాలపై ఉక్కుపా దం మోపుతామని, నిబంధనలు అత్రికమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే హెచ్చరించారు. శుక్రవారం కాగజ్ నగర్ పట్టణంలోని హిమాన్ను ట్రేడర్ ఫర్టిలైజర్ ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా సందర్శించి స్టాక్ రిజిస్టర్, రసీదు పుస్తకాలు, ధరల పట్టిక, తూకం యం త్రం, విత్తన ప్యాకెట్లను పరిశీలించారు. అక్కడి రైతులకు విక్రయిస్తున్న ధరల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వంచే గుర్తించ బడిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని, విక్రయ సమయంలో సంబంధిత కంపెనీ పేరుతో రసీదు తప్పనిసరిగా కొనుగోలు దారుకు అందించాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి అధిక ధరలకు విక్రయిస్తే షాపు లైసెన్స్ లను రద్దుచేసి సంబంధిత వ్యక్తులపై కేసు నమో దు చేయడం జరుగుతుందని తెలిపారు. దుకాణంలో నిల్వల వివరాలను ప్రతిరోజు వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలని సూచించారు. అనంతరం పట్టణంలోని సత్యసాయి ఫర్టిలైజర్స్ షాపును తనిఖీ చేసి రైతులకు విక్రయిస్తున్న కంపెనీ విత్తనాల వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశిం చిన ధరలకు మాత్రమే విత్తనాలను విక్రయించాలని, డివిజన్ లో సరిపడా విత్తనాలు అందుబాటులో ఉండేలా, ఎరువుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రతిరోజు ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు, ఎడిఎ మనోహర్, తహసిల్దార్ కిరణ్, వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

**ప్రతీ ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలి...**
ప్రతీ ఇంటి ఆవరణలో మొక్కలు నాటి సంరక్షించాలని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం భారత ప్రభుత్వ గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏక్ పేడ్ మాకే నామ్, ఉమెన్ ఫర్ ట్రీస్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కలెక్టర్ మాట్లాడుతూ తల్లుల పేరిట ప్రతీ ఇంటి ఆవరణలో మొక్కలు నాటి, మాతృమూర్తులను గౌరవించుకుందామన్నారు. పట్టణాల్లో గుర్తించిన చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలు, ఖాళీ స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు.

**అర్హులను ఎంపిక చేయాలి...**
రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హులను ఎంపిక చేసి, జిల్లాస్థాయి కమిటీకి పంపించాలని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే సూచించారు. పట్టణ మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 2 నాటికి అర్హులకు మంజూరు పత్రాలు అందజేస్తామ న్నారు. అనంతరం మున్సి పల్ కార్యాలయ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద ఏర్పాటు చేసిన క్యాంటీన్ ను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అది సజీవన్, వ్యవసాయాధికారి శ్రీనివాస్, తహసీల్దార్ కిరణ్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, ఏడీఏ మనోహర్, ఏవో రామకృష్ణ, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ మోతీరాం పాల్గొన్నారు.




## మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

**ఆదిలాబాద్, మే 23 (ప్రభాత సమాచారం)**
మహిళలు ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ప్రైవేట్ సంస్థల ఆధ్వర్యంలో పట్టణంలోని టీటీడీసీలో ఏర్పాటు చేసిన టైలరింగ్ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. వృత్తిపరమైన సాంకేతిక నైపుణ్యాలు అందిపుచ్చుకుని స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకోవాలని సూచించారు. ఇందులో డీఆర్డీవో రాథోడ్ రవీందర్, ఆయా సంస్థల ప్రతినిధులు, మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఆసుపత్రుల తనిఖీల నివేదిక అందజేత

**నిర్మల్, మే 23 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సభ్యులు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌కు శుక్రవారం నివేదికను అందజేశారు. సుమారు 30 రోజుల పాటు జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, సీనియర్ జడ్జి ల సూచనలు ఆదేశాల మేరకు ఆస్పత్రుల నిర్వహణ, అందుతున్న సేవలు తదితర విషయాలపై తనఖీలు చేశామన్నారు. ఇందులో ఎల్‌సి లింగన్న, విలాస్, పూదరి జనార్ధన్, గంగన్న తదితరులు ఉన్నారు.



# డిఈఈటి ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలి



**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, మే 23 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని అర్హత కలిగిన నిరుద్యోగులు, వివిధ పరిశ్రమలు, విద్యా సంస్థలు, ఆసుపత్రులు, కమర్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ వివరాలను డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డి.ఈ.ఈ.టి.) ఆన్లైన్ ప్లాట్ఫామ్లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డి.ఈ. ఈ.టి. ఆన్లైన్ ప్లాట్ఫామ్ కమిటీ పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. జిల్లాలోని అర్హత కలిగిన నిరుద్యోగులు, వివిధ పరిశ్రమలు, విద్యా సంస్థలు, ఆసుపత్రులు, కమర్షియల్ ఎస్టాబ్లిష్ మెంట్లను డి.ఈ.ఈ.టి. ఆన్లైన్ ప్లాట్ఫామ్లో నమోదు చేయించాలని తెలిపారు. జిల్లాలోని ఐ.టి.ఐ. పనులను త్వరగా పూర్తి చేయాలని, జూన్ మాసంలో జాబ్ మేళాలు ఏర్పాటు చేయాలని, ఇందుకు గాను ముందుగానే కంపెనీలకు సమాచారం అందించాలని, తద్వారా నిరుద్యోగ యువతకు మేలు కలుగుతుందని తెలిపారు. జిల్లాలో జాబ్మేళా నిర్వహించేందుకు ఎక్కువగా కంపెనీలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, డిగ్రీ, పి.జి., నర్సింగ్ కళాశాలల యాజమాన్యాల సమన్వయంతో జాబ్‌మేళాలు నిర్వహించి యువతకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిరుద్యోగులు, పరిశ్రమలు, సంస్థలు ఆన్‌లైన్‌లో deet.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సి. రవికిరణ్, జిల్లా క్రీడా యువజన సేవల శాఖ అధికారి కీర్తి రాజ్వీరు, జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ దేవేందర్, ప్రభుత్వ ఐ.టి.ఐ. ప్రిన్సిపల్ వై.రమేష్, టాస్క్, మెప్మా, కార్మిక శాఖల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# మెడికల్ ఇన్వాల్యుయేషన్ పత్రాలు అందజేత

**మందమర్రి, మే 23 (ప్రభాత సమాచారం)**
సింగరేణిలో కారుణ్య నియామకాల ద్వార నూతనంగా ఉద్యోగం పొందిన యువ కార్మికులు కష్టపడి అంకితభావంతో ఎదురు నిర్వహించి ఉన్నత స్థాయికి ఎదగాలని సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ కోరారు. ఏరియాలోని జీఎం కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెడికల్ ఇన్‌వాలిడేషన్ ద్వారా నూతనంగా ఉద్యోగం పొందిన 11 మంది వారసులకు కారుణ్య నియామక ఉత్తర్వులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏరియాలో ఇప్పటివరకు కారుణ్య నియామకాల ద్వార 1985 మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇతర ప్రభుత్వ రంగ పరిశ్రమలతో పోలిస్తే సింగరేణిలో పని స్థలాలు, సమయాలు భిన్నంగా ఉంటాయన్నారు. నూతన ఉద్యోగులు విధులకు తరచూ గైర్హాజరు అయితే ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని దీనిని దృష్టిలో పెట్టుకొని యువ కార్మికులు సక్రమంగా విధులకు హాజరై, కష్టించి పనిచేసి



సంస్థ అబివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏఐటీయూసీ జిఎం స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సివి రమణ, అధికారుల సంఘం అధ్యక్షులు రమేష్, డివైపిఎం సత్య బోస్, ఆఫీస్ సూప రింటెండెంట్ రాయలింగులు పాల్గొన్నారు.

## రైతులు ఆందోళన చెందవద్దు

**జైనథ్, మే 23 (ప్రభాత సమాచారం)**
జొన్న రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శుక్రవారం జైనథ్ మండలం మార్కెట్ యార్డ్‌ను సందర్శించి రైతులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు. రైతులు మార్కెట్‌కి జొన్నలు అమ్మడానికి వచ్చి ఐదారు రోజులు వేచి చూడాల్సిన పరిస్థితి చాలా బాధాకరమన్నారు. దీనిపై అధికారులతోమాట్లాడినట్లు చెప్పారు. ప్రభుత్వంతో మాట్లాడి జొన్న కొనుగోళ్లు చేయించే బాధ్యత తనదన్నారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**నిర్మల్, మే 23 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ మున్సిపాలిటీలోని పాయవాడలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మురికి చెత్త నిర్వాణకు కారణమైతే వారిపై చర్యలు ఉంటాయని శానిటరీ ఇన్స్పెక్టర్ దేవదాస్ తెలిపారు. గురువారం పట్టణంలోని పలు వార్డులను సందర్శించి దోమల నివారణకు దోమల పిచికారి మందులు స్ప్రే చేసి మురికి నీరు నిలవకుండా ఇంటి యజమానులు జాగ్రత్త తీసుకోవాలని తడి చెత్త పొడిచెత్తను ప్రత్యేక బుటీల్లో వేయాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.






## పవన్ ఫ్యాన్స్ గెట్ రెడీ..

డైరెక్టర్ హరీష్ శంకర్ పవర్ స్టార్ అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పారు. ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' ప్రాజెక్ట్ పై అప్డేట్ ఇచ్చారు. ఈ సినిమా షూటింగ్ మొదలు పెట్టేందుకు పవన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానున్నట్లు ఎక్స్ వేదికగా కొత్త పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. వచ్చే నెల నుంచి షూటింగ్ ప్రారంభించేందుకు ప్లాన్ చేస్తున్నారు. డైరెక్టర్ హరీష్ శంకర్ ఈ సినిమా కథను పవన్ కోసం ప్రత్యేకంగా రూపొందించారట. పవన్ ఫ్యాన్స్ ని అలరించేలా మాస్ అంశాలు, విసిల్‌మార్క్ సన్నివేశాలతో స్క్రిప్ట్‌ను డిజైన్ చేశారని సమాచారం. కథ, పాత్రలు అన్నీ కొత్తగా ఉంటాయని చిత్రబృందం తెలిపింది. పవన్ ఇందులో ఇప్పటివరకు చేయని క్యారెక్టర్ చేయనున్నారని తెలుస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవి శంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీలీల కథానాయికగా నటిస్తుండగా, సంగీతాన్ని దేవి శ్రీ ప్రసాద్ అందిస్తున్నారు. ఈ సినిమాతో పవన్ కళ్యాణ్ ఫాన్స్‌కు ఫుల్ ప్యాకేజ్ ఎంటర్‌టైన్మెంట్ ఇవ్వాలని చిత్రబృందం భావిస్తోంది. త్వరలోనే సినిమా షూటింగ్ ప్రారంభం కానుండటంతో అభిమానులలో భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి.



## రెడ్ డ్రెస్ లో హాట్ హీట్ పెంచేసిన ప్రణీత..



నటి ప్రణీత సోషల్ మీడియాలో గ్లామరస్ ఫొటో షూట్ షేర్ చేసింది. రెడ్ ఫ్రాక్ లో ప్రణీత స్టన్నింగ్ లుక్స్ చూపురులను ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఫ్యామిలీ లైఫ్ ఎంజాయ్ చేస్తున్న ప్రణీత తాజాగా సోషల్ మీడియాలో గ్లామరస్ ఫొటోలను షేర్ చేసింది. రెడ్ డ్రెస్ లో ప్రణీత స్టన్నింగ్ లుక్స్ నెటిజన్లను ఫిదా చేస్తున్నాయి. ఈ పిక్స్ చూసిన వారంతా వావ్, సూపర్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. 2021లో నితిన్ రాజుని వివాహం చేసుకున్న ప్రణీత .. ఆ తర్వాత సినిమాలకు కాస్త బ్రేక్ ఇచ్చింది. ఇటీవలే తన రెండో బిడ్డ నామకరణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రణీత తెలుగు కంటే కన్నడ, మలయాళ చిత్రాలలో ఎక్కువగా పనిచేశారు. తెలుగులో ఈ బ్యూటీ చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ మంచి క్రేజ్ దక్కించుకుంది. తెలుగులో అత్తారింటికి దారేది, బావ, రభస, బ్రహ్మోత్సవం, హలో గురు ప్రేమ కోసమే సినిమాల్లో మెరిసింది. ఈ మధ్య సినిమాల్లో కనిపించకపోయినా.. సోషల్ మీడియాలో తరచూ లేటెస్ట్ ఫొటోలతొ అభిమానులను ఆకట్టుకుంటుంది. సోషల్ మీడియాలో ఎల్లప్పుడూ యాక్టివ్ కనిపించే ఈ బ్యూటీ ఇన్ స్టాలో 6 మిలియన్ల పైగా ఫాలోవర్లు ఉన్నారు.



## ఎట్టకేలకు మొదలైన సుహానాఖాన్ చిత్రం!

షారుక్ ఖాన్ కుమార్తె సుహానాఖాన్ ప్రధాన పాత్రలో సిద్దార్ద్ ఆనంద్ దర్శకత్వంలో 'కింగ్' చిత్రం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో షారుక్ ఖాన్ కీలక పాత్రతో పాటు దీపికా పదుకణే , అభిషేక్ బచ్చన్, అర్షద్ వార్సీ, జాకీ ష్రాఫ్, సహా పలువురు స్టార్ నటీనటులు భాగమవుతున్నారు. అనీల్ కపూర్ కూడా ఓ కీలక పాత్ర పోసిస్తున్నట్లు వార్త లొస్తున్నాయి. ఈ సినిమా గురించి కొన్ని నెలలుగా నెట్టింట ప్రచారం పీక్స్ లో జరుగుతుంది. కానీ స్టేటస్ ఏంటి? అన్నది మాత్రం క్లారిటీ లేదు. ఇటీవలే నటీనటుల వివరాలు బయటకు రావడంతో కొన్ని విషయాలు తెలిసాయి. తాజాగా ఈ సినిమా షూటింగ్ ముంబైలో ప్రారంభమైంది. ఇందులో సుహానా ఖాన్ సహా ప్రధాన తారగణమంతా పాల్గొంది. అయితే షారుక్ మాత్రం హాజరవ్వలేదు. ఆయనపై సన్నివే శాలు రెండవ షెడ్యూల్ నుంచి ప్లాన్ చేసారుట. దీనిలో భాగంగా షారుక్ లేకుండానే తొలి షెడ్యూల్ మొదలైంది. దీంతో షారుక్ అభిమానుల్లో సంతోషం మొదలైంది. వారసురాల్ని తెరపైకి తేడంతో సోషల్ మీడియా వేదికగా విషెస్ తెలియజేస్తున్నారు. వాస్తవానికి షారుక్ నట వారసత్వాన్ని తనయుడు ఆర్యన్ ఖాన్ తీసుకోవాలి. కానీ ఆర్యన్ క్రియేటివ్ గా...డైరెక్టర్ గా రాణించాల నుకుంటున్నాడు. ఇప్పటికే సొంత ప్రొడక్షన్ హౌస్ లో ఓ ప్రాజెక్ట్ ని తెరకెక్కిస్తున్నాడు. అలా ఆర్యన్ డైరెక్టర్ అవుతున్నాడు. మరి ఆ రంగంలో అతడు ఏ స్థాయికి వెళ్తాడో చూడాలి. దీంతో షారుక్ నట ఆశలన్నీ కుమార్తెపైనే పడ్డాయి. షారుక్ దేశంలోనే పెద్ద స్టార్. నటుడిగా ఆయనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ఉంది. ఆయన వారసత్వం అంటే? ఆ లెగస్సీని కొనసాగించాలి. మరి సుహానాఖాన్ అంతటి ప్రతిభావంతురా? కాదా? అన్నికాలం నిర్ణయిస్తుంది. నటిగా మాత్రం ఇప్పటికే రకరకాల శిక్షణలు పూర్తి చేసింది.



# వీడని పోడు భూముల పంచాయితీ

- జన్నారం మండలం గడ్డంగూడలో ఉద్రిక్తత
- గుడిసెల తొలగింపునకు అటవీ అధికారుల యత్నం
- అటవీ అధికారులకు ఎదురు తిరిగిన గిరిజనులు
- నలుగురు అటవీ అధికారులపై పోడు రైతుల దాడి
- కుమ్రంభీం జిల్లా డబ్బా కొత్తగూడలో అటవీ, పోడు రైతులకు మధ్య వాగ్వాదం..

**జన్నారం, మే 23 (ప్రభాత సమాచారం)**

జన్నారం అటవీరేంజ్ పరిధిలోని గడ్డంగూడలో గిరిజనులు వేసుకున్న గుడిసెల తొలగింపు విషయంలో అటవీ అధికారులు, గిరిజనుల మధ్య వివాదం తారాస్థాయికి చేరింది. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటలకు అటవీ అధికారులు గుడిసెలను తొలగించే ప్రయత్నం చేయడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. గడ్డంగూడలోని అటవీ భూమిలో గిరిజనులు కొన్నేళ్లుగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారు. అటవీ అధికారులు ఈ గుడిసెలను తొలగిస్తుండగా, గిరిజనులు తిరిగి వేసు కోవడం ఆనవాయితీగా మారింది. రెండు నెలల క్రితం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అధికారులు రాత్రి వేళ గుడిసెలు తొలగించారు. గిరిజనులు మళ్లీ గుడిసెలు నిర్మించుకున్నారు. 15న ఎఫ్‌పీటీ శాంతరాం ఈ ప్రాంతాన్ని సందర్శించారు. గుడిసెలు కనిపించడంతో బీట్ అధికారి శ్రీనివాస్‌ను సస్పెండ్ చేశారు. డీఆర్వోకు మెమో జారీ చేసిన ఐదు రోజులకే ఆయనను కూడా సస్పెండ్ చేశారు.

**గిరిజనుల ఆగ్రహం..**

ఉన్నతాధికారుల ఆదేశాలతో శుక్రవారం తెల్లవారుజామున 3 గంటలకు జన్నారం అటవీ డివిజన్ సిబ్బంది గడ్డంగూడలో గుడిసెలను తొలగించేందుకు వెళ్లారు. వాహనాల శబ్దంవిని బయటకు వచ్చిన గిరిజనులు, తొలగింపు ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. 'సంవత్సరాలుగా ఇక్కడే నివసిస్తున్నామని, మమ్మల్ని ఎలా వెళ్లగొడతారు?.. చావనైనా చస్తాం, కానీ ఇక్కడి నుంచి కదలము' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటవీ భూమిలో నివసించడం చట్టవిరుద్ధమని, గుడిసెలు ఖాళీ చేయాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అధికారులు హెచ్చరించారు. ఈ సందర్భంలో ఉద్రిక్తత నెలకొని తోపులాట జరిగింది. ఎఫ్ఎస్వో కృష్ణారావు, బీట్ అధికారులు లాలుబాయి, తిరుమలేశ్, వెంకట కృష్ణపై గిరిజనులు దాడి చేసి గాయపరిచినట్లు రేంజ్ అధికారి సుష్మారావు తెలిపారు. గిరిజనుల ఎదురుతిరుగుడుతో అధికారులు వెనుదిరిగారు.

**డీఎఫ్వో అత్యవసర సమావేశం..**

గడ్డంగూడ గుడిసెల తొలగింపు విషయంలో మంచిర్యాల డీఎఫ్వో శివ ఆశిష్ సింగ్, రేంజ్ అధికారులు సుష్మారావు, కారం శ్రీనివాస్‌తోపాటు సిబ్బందితో అత్యవసర సమావేశం నిర్వహించారు. సమస్యపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వ్యవహరించాలని సూచించారు. గిరిజనుల దాడిని ఖండిస్తూ, నలుగురు అటవీ సిబ్బందిపై దాడి చేసిన వారిపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సుష్మారావు వెల్లడించారు.





## మొదలైన పోడుభూముల రగడ...

**చింతలమానేపల్లి, మే 23 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలోని డబ్బా కొత్తగూడ ప్రాంతంలో అటవీశాఖ అధికారులకు, పోడు భూముల రైతులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. డబ్బా గ్రామ శివారులో గత 30 సంవత్సరాలుగా సాగు చేస్తున్న పోడు భూములలో పత్తి సాగు చేసుకునేందుకు పత్తి కట్టె తీస్తుండగా ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ బతుకు దెరువు పోడు వ్యవసాయంపై ఆధారపడి ఉందని, తమ భూములు లాక్కుంటే తమకు జీవనాధారం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. తమకు పట్టా భూములు లేవని తాము సాగు చేసుకొని 30 సంవత్సరాలుగా బ్రతుకుతున్న భూములు లాక్కుంటే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# మూగజీవాల ప్రాణాలు తీస్తున్న కరెంటు తీగలు





- ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద రక్షణ కవచాలు లేక విద్యుత్ షాక్ మృత్యువాత పడుతున్న మూగజీవాలు
- ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు..

**ముథోల్, మే 23 (ప్రభాత సమాచారం)**

మండలంలోని కుంసరలో శుక్రవారం విద్యుత్‌షాక్‌తో ఎద్దు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన భూమన్న ఎద్దు గ్రామ శివారులోని పంట చేనులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ తీగలకు విద్యుత్ సరఫరా కావడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని స్థానికులు తెలిపారు. ఎద్దు విలువ సుమారు రూ.లక్ష వరకు ఉంటుందని, పరిహారం అందించి ఆదుకోవాలని భూమన్న వేడుకుంటున్నాడు.

**గొల్లమాడలో మేక..**

**నర్సాపూర్ (జి) :** మండలంలోని గొల్లమాడలో విద్యుత్ షాక్‌తో మేక మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మస్కిరి లక్ష్మణ్ గ్రామ శివారులో మేకలు మేపుతుండగా తక్కువ ఎత్తులో, కంచె లేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తగలడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. పశు వైద్యాధికారి ముక్తార్ అహ్మద్ పంచనామా నిర్వహించారు. ప్రభుత్వం పరిహారం అందించాలని బాధితుడు కోరుతున్నాడు.

**బోథ్ :** మండలంలోని కౌట(బీ)లో పడిగెల చిన్న భీముడుకు చెందిన గేదె విద్యుత్ షాక్తో మృతి చెందింది. రెండు రోజులుగా గాలులతో కూడిన వర్షాల కారణంగా గ్రామ సమీపంలోని పంట పొలాల మీదుగా వెళ్తున్న 11 కేవీ విద్యుత్ లైన్‌కు చెందిన తీగలు తెగి కింద పడిపోయాయి. మేతకు వెళ్లిన గేదె వైర్లను తాకడంతో మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.70వేలు ఉంటుందని, ప్రభుత్వమే తమను ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నాడు.



## బాసరకు పోటెత్తిన భక్తులు

**బాసర, మే 23 (ప్రభాత సమాచారం)**

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. విశ్వవాసు నామ సంవత్సరం ఏకాదశి శుభ ముహూర్తం ఉండడంతో భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. వేకువ జామున శ్రీ మహాలక్ష్మి, సరస్వతి, మహాకాళి అమ్మవార్లకు అభిషేకం, అర్చన, హారతి పూజలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర నుంచి భక్తులు తరలి వచ్చారు. ముందుగా భక్తులు గోదావరి నదిలో పుణ్యస్నానాలు చేసి అమ్మవారి దర్శనానికిబారులు తీరారు. చిన్నారులకు అక్షరాభ్యాసం, కుంకు మార్చన పూజలు జరిపించారు. అక్షరాభ్యాసం, ఇతరసేవల ద్వారా రూ.8 లక్షల ఆదాయం సమకూరిందని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు.



## సారంగపల్లి గ్రామంలో చోరీ

**మందమర్రి, మే 23 (ప్రభాత సమాచారం)**

మందమర్రి మండలం సారంగపల్లి గ్రా మంలో గురువారం అర్ధరాత్రి ఇంట్లో ఎవరు లేని సమయం లో బీరువా పగలగొట్టి మూడు వేల రూపాయలు దొంగతనం చేయడం జరిగింది. గ్రామం లోని ఎస్సీ కాలనీలో ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన బచ్చలి సువర్ణ భర్త లేడు ఒక కుమారుడు తల్లితో కలిసి ఉంటున్నారు. చు ట్టుప్రక్కల స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గ్రామాల్లో వ్యవ సాయ బోరు మోటార్లకు రక్షణ లేకుండే ఇప్పుడు తాళం వేసిన ఇళ్ళకు గ్రామాలలో రక్షణ లేదంటూ గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

# తృటిలో తప్పిన పెను ప్రమాదం

### నుజ్జు నుజ్జయిన కారు - ఊపిరిపీల్చుకున్న ప్రయాణికులు

**బోథ్, మే 23 (ప్రభాత సమాచారం)**



నియోజకవర్గంలోని బోథ్ బస్ స్టాండ్ నుండి ప్రయాణికులతో ఆదిలాబాద్ వెళ్తున్న బస్సు, కారు, లారీ గుడిహత్నూర్ మం డలంలోని వాఘపూర్ ఎక్స్ రోడ్ వద్ద శుక్రవారం మూడు వా హనాలు ఢీకొన్న ఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలి పిన వివరాల ప్రకారం బోథ్ నుండి ఆదిలాబాద్ వెళ్తున్న బస్సు, కారు, లారీ ఢీ కొనడంతో కారు నుజ్జు నుజ్జు అయి ఎయిర్ బెలూన్స్ తెరుచుకోవడంతో అందులో ప్రయాణిస్తున్న వారు క్షేమంగా బయటకి వచ్చినట్లు తెలిపారు. బస్సు డ్రైవర్ సమయస్ఫూర్తితో బస్సును నిలిపివేశారు. అలాగే ముందుకు వెళ్లి ఉంటే పక్కనే ఉన్న సబ్ స్టేషన్‌లోకి బస్సు వెళ్లి పెద్ద ప్రమాదం జరిగేదని ప్రయాణికులు తెలిపారు. పెనుప్రమాదం తప్పడంతో బస్సులో ఉన్న ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా కారులో ప్రయాణిస్తున్న వారు హైదరాబాద్ నుండి ఆదిలాబాద్‌లో జరిగే వివాహానికి వెళ్తున్నట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ప్రమాదం జరిగిన తీరును తెలుసుకుని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రమాదానికి గురైన వాహనాలను పక్కకు తొలగించారు.

# ఆటో డ్రైవర్ల ఆకలి కేక సభను విజయవంతం చేయాలి



**మంచిర్యాల, మే 23 (ప్రభాత సమాచారం)**

27న హైదరాబాద్‌లో జరిగే ఆటో డ్రైవర్ల ఆకలి కేక మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర ఆటో జేఏసీ ప్రణాళిక చైర్మన్ ముఖేష్ గౌడ్ కోరారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆటో యూనియన్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఆర్టీసీ బస్సులో ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ఉచిత ప్రయాణం వల్ల ఆటో కార్మికులు రోడ్డున పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆటో జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలు కలుపుకొని ఆటో కార్మికుల ఆకలి కేక యాత్ర ను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. యాత్ర ముగింపు సందర్భంగా మే 27 ఛలో హైదరాబాద్ ఆటో కార్మికుల ఆకలి కేక మహాసభ ఇందిరాపార్క్ వద్ద నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సభకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటో డ్రైవర్లు, కార్మికులు, నాయకులు వేలాదిగా స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆటో కార్మికులకు ప్రతినెల రూ.12 వేలు, ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేకంగా రూ.1000 కోట్లు, ఆటో కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులు సహజ మరణం చెందితే రూ.ఐదు లక్షల ఇచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఆత్మహత్య చేసుకున్న ఆటో కార్మికుల కుటుంబాలకు రూ. 25 లక్షలు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. మహాసభకు ఆటో డ్రైవర్లు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బెల్లంకొండ మురళీధర్, పొట్ట మధుకర్, కల్వల అంజయ్య, రాజేష్, ఎండి షఫీ, తగరం శ్రీనివాస్, మంతెనగట్టయ్య, కలవేని శేఖర్, బోరే వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## సమ్మె విజయవంతం చేయాలి

**ఆదిలాబాద్, మే 23 (ప్రభాత సమాచారం)**

జూలై 9న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.విలాస్ కోరారు. జిల్లా కేంద్రంలోని కార్మికశాఖ కార్యాలయం ఎదుట యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలన్నారు. ఇందులో భాగంగానే నిర్వహించనున్న సమ్మెను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్, నాయకులు మంతెన కాంతారావు, చిరంజీవి, సురేశ్, అశోక్, లక్ష్మి, శాంత, ముజీబ్, ఖాసిం, సలీం, జమీల్, మోసిన్ పాల్గొన్నారు.

### తడిసిన ధాన్యాన్ని శరతులు లేకుండా

## కొనుగోలు చేయాలి



**ఖానాపూర్, మే 23 (ప్రభాత సమాచారం)**

కొద్దిరోజులుగా కురిసిన అకాల వర్షాల కు తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని సుర్జాపూర్, బాదనకుర్తి తదితర గ్రామాల రైతులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని సుర్జాపూర్‌లో ఖానాపూర్-మెట్‌పల్లి ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. తహసీల్దార్ సుజాత, ఐకేపీ ఏపీఎం భోజన్న అక్కడికి చేరుకుని ధాన్యం కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వగా ఆందోళన విరమించారు. నాయకులు, రైతులు బూసి నరేందర్, బక్కశెట్టి అశోక్, శని గారపు శ్రావణ్, అన్న హరీశ్, సుద్దాల మహిపాల్, బొమ్మెన రాకేశ్, బర్లపాటి రాజేందర్, పుప్పాల ఉపేందర్, తుప్ప నరేందర్ తదితరులున్నారు.

## త్వరలో పట్టాల పంపిణీ



**కడెం, మే 23 (ప్రభాత సమాచారం)**

పునరావాస ప్యాకేజీలో భాగంగా నిర్వాసితులకు పంపిణీ చేసిన భూములకు రెవెన్యూ పట్టాలిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జీవో జారీ చేసింది. దీంతో మండలంలోని రాంపూర్, మైసంపేట్ పునరావాస గ్రామాల్లో శుక్రవారం అధికారులు సమావేశాలు నిర్వహించారు. మరణించిన ఒకరిద్దరి స్థానంలో వారి కుటుంబ సభ్యులను ఎంపిక చేసి మొత్తం 94మందితో తుది జాబితా ఖరారు చేసినట్లు తెలిపారు. త్వరలో వీరందరికీ పట్టాలు అందుతాయని తహసీల్దార్ ప్రభాకర్ పేర్కొన్నారు. ఎస్ఆర్వో అనిత, ఎస్సై కృష్ణసాగర్ రెడ్డి, ఆర్ఎస్ఐ లక్ష్మణ్, సర్వేయర్ ఉమాజీ, హైటికాస్ ప్రతినిధి వెంకట్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### గోవుల అక్రమ రవాణా

## హత్యలను నివారించాలి



**మంచిర్యాల, మే 23 (ప్రభాత సమాచారం)**

గోవుల అక్రమ రవాణా, గోహత్యలను నివారించాలని విశ్వహిందూ పరిషత్ గోరక్ష ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ (ఏవో) రాజేశ్వర్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా గోరక్ష ప్రముఖ్ రాజ సమ్మయ్య మాట్లాడుతూ... గోవులను కాపాడుకోవాల్సిన బాధ్యత హిందువులందరిపైన ఉన్నదన్నారు. విశ్వమాత గోమాతను హిందువులు తల్లిగా భావిస్తారని, గోవులను రక్షించుకోవాలని, గోవధను నిర్మూలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షురాలు గొట్టిపర్తి కనకతార, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి వేముల రమేష్, సభ్యులు ఇరుకుల్ల రాజేశం తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి పోటీలకు

## నిర్మల్ జిల్లా బాక్సర్లు

**నిర్మల్, మే 23 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాలలో మే 24 నుంచి 26 వరకు జరుగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, బాల, బాలికల బాక్సింగ్ పోటీలకు నిర్మల్ జిల్లా నుండి పలు విభాగాలలో క్రీడాకారులు ఎంపికయ్యారు. బాలికల విభాగంలో అండర్-17 కేటగిరీలో నికిత (44-46), అక్షిత (46-48), కీర్తన (48-50), అభినయ (52-54), శ్రావణి (58-60) ఎంపిక చేశారు. బాలుర విభాగంలో అండర్-14 కేటగిరీలో దీక్షిత్ (40-42), కృషి రెడ్డి (42-44), శౌర్యన్ రెడ్డి (48-50) అలాగే అండర్-17లో అభిలాష్ (44-46) బరువులలో పాల్గొననున్నారని నిర్మల్ జిల్లా బాక్సింగ్ సెక్రటరీ, కోచ్ స్వామి తెలిపారు. జిల్లా క్రీడాధికారి శ్రీకాంత్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ అబ్దుల్ రజాక్, బాక్సింగ్ సంఘ అధ్యక్షుడు శ్రీధర్, కార్యవర్గ సభ్యులు వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.






### ఉచిత శిక్షణను

## సద్వినియోగం చేసుకోవాలి

**ఆదిలాబాద్, మే 23 (ప్రభాత సమాచారం)**

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో 8 నుంచి 12 తరగతుల విద్యార్థులకు నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణ పోస్టర్ను రణదీవెనగర్ జెడ్పీఎస్ఎస్ శుక్రవారం ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఈవో శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

### ధాన్యం తరలింపులో

## జాప్యం చేయొద్దు

**ఆసిఫాబాద్, మే 23 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుంచి వరి ధాన్యం తరలింపులో జాప్యం చేయొద్దని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. రెబ్బెన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ధాన్యం తరలింపులో ఏమైనా జాప్యం జరుగుతుందా.. కొనుగోళ్ల ప్రక్రియ సక్రమంగా సాగుతుందా.. తదితర వివరాలపై ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ 17శాతం కంటే తక్కువ తేమ ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. రోజుల తరబడి కేంద్రాల్లో నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలన్నారు. అకాల వర్షాలతో కేంద్రాల్లో వడ్లు తడిసిపోతే రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని, కొనుగోళ్ల ప్రక్రియ, ధాన్యం తరలింపు వేగవంతం చేయాలని సూచించారు. లారీలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామ్మోహన్‌రావు, ఉదయ్ కుమార్, సౌమ్య, ఏవో దిలీప్కుమార్, ఏఈవో రాకేశ్ పాల్గొన్నారు.



# భూముల వ్యవహారం తేల్చాలి



**నిర్మల్, మే 23 (ప్రభాత సమాచారం)**

గుమ్మేనాఇంగ్లాపూర్ గ్రామంలో రెవెన్యూ, అటవీ శాఖల ఆధ్వర్యంలో ఉమ్మడి సర్వే నిర్వహించి భూముల స్థితిగతులు తేల్చాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి తొడసం శంభు డిమాండ్ చేశారు. ఈ గ్రామంలో సాగు భూములపై అటవీశాఖ జోక్యం ఆపాలని శుక్రవారం కలెక్టరేట్లో ఏవోకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గుమ్మేనాఇంగ్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని నాలుగు గ్రామాల బీసీ, ఆదివాసీ సామాజిక వర్గాలకు చెందిన వారు 50 ఏళ్లుగా రెవెన్యూ, ప్రభుత్వ, లావోణి పట్టా భూముల్లో సాగు చేసుకుంటున్నారని తెలిపారు. ఇటీవల అ టవీ అధికారులు ఈ భూములు అటవీశాఖకు చెందినవని పేర్కొంటూ సాగు చేయొద్దని హెచ్చరిస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి వారికి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు పంద్రం ఆనందావు, నాయకులు లింగన్న, బాబురావు ఎల్లయ్య, పోషన్న, పిట్ల ఎల్లయ్య, సాయిరెడ్డి, ఉప్పు రామవ్వ, చిన్నక్క, ఇంకవ్వ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## మెరిట్ స్కాలర్ షిప్ అందజేసిన జీఎం

**మందమర్రి, మే 23 (ప్రభాత సమాచారం)**

మందమర్రి ఏరియా వర్క్ షాప్‌లో జనరల్ మజ్దూర్‌గా పని చేస్తున్న బొడ్డు కుమారస్వామి కుమార్తె వైష్ణవి, కి మెరిట్ స్కాలర్ షిప్‌ను అందజేశారు ఏరియా జిఎం కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమెకు స్కాలర్షిప్ పదివేల చెక్కును జిఎం దేవేందర్ పంపిణీ చేశారు. ఉన్నత చదువులను ప్రోత్సహించడానికి మెరిట్ స్కాలర్షిప్లను సింగరేణి యాజమాన్యం అందజేస్తుందని జిఎం తెలిపారు.

## వీహెచ్‌పీ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ



**ఆదిలాబాద్, మే 23 (ప్రభాత సమాచారం)**

ఆపరేషన్ సిందూర్లో భారత సైన్యం చూపెట్టిన పరాక్రమం వెలకట్టలేనిదని వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు నారాయణ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠం నుంచి ఆపరేషన్ సిందూర్ కీర్తిస్తూ తిరంగా ర్యాలీ నిర్వహించారు. జెడ్పీ మాజీ చైర్పర్సన్ సుహాసినిరెడ్డి, మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శంకరాస్, ఆరే దేవన్న, గడ్డం అశోక్, వామన్ రెడ్డి, బండారి వినోద్, శ్రీహరి, ఎల్వీ రావు, బండారి మనోహర్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోధన నైపుణ్యాలు మెరుగుపర్చుకోవాలి



**దస్తూరాబాద్, మే 23 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాలు ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకోవాలని విద్యాశాఖ వరంగల్ ఆర్జేడీ కె.సత్యనారాయణరెడ్డి సూచించారు. మండలంలోని మున్యాల జెడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణను గురువారం పరిశీలించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న డిజిటల్ కాలానికి అనుగుణంగా విద్యాబోధనలో మార్పులు చేసుకోవాలన్నారు. ఎంఈవో గంగాధర్, ప్రధానోపాధ్యాయుడు వేణు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సన్మానం

**ఆసిఫాబాద్, మే 23 (ప్రభాత సమాచారం)**

నెట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను కోవలక్ష్మి శుక్రవారం సన్మానించారు. తెలంగాణ మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు సాయిదీక్ష, రోహాన్, ఫాస్ట్ ఫైలో వంశీవర్ధన్ ప్రతిభ చూపారని నెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అలీబిన్ తెలిపారు.కార్యక్రమంలో నెట్బాల్ జిల్లా కార్యదర్శి తిరుపతి, నాయకులు రవీందర్ పాల్గొన్నారు.



# ప్రత్యామ్నాయ స్థలంలో మౌలిక వసతులు కల్పిస్తాం

### వీధి వ్యాపారులు తమకు కేటాయించిన స్థలంలోనే విక్రయాలు జరపాలి - ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, మే 23 (ప్రభాత సమాచారం)**

ప్రత్యామ్నాయ స్థలంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పిస్తామని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. చిరువ్యాపారుల కోసం కేటాయించిన గణేశ్ థియేటర్ స్థలాన్ని ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు. పలువురు వీధి వ్యాపారులతో మాట్లాడి సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ.. ఇప్పటి వరకు విద్యుత్, పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశామని, వ్యాపారులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని వసతులు కల్పిస్తామన్నారు. వారి వెంట మున్సిపల్ కమిషనర్ సీవీ ఎన్. రాజు, ఆర్డీవో వినోద్ కుమార్, డీఎస్పీ జీవన్ రెడ్డి తదితరులున్నారు.





# 26 నుంచి లైసెన్స్‌డ్ సర్వేయర్ శిక్షణ

### తొలివిడతలో 163 మందికి అవకాశం

**ఆదిలాబాద్, మే 23 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామక ప్రక్రియలో తొలి అడుగుపడింది. సర్వేయర్ శిక్షణ కోసం జిల్లాలో 293 మంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో 163 మందిని ఎంపిక చేసిన ప్రభుత్వం వారి వివరాలతో కూడిన జాబితాను జిల్లాకు పంపించింది. ఈ మేరకు సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖ అధికారులు ఈ జాబితాను తమ కార్యాలయంతో పాటు కలెక్టర్ కార్యాలయ నోటీసు బోర్డుపై ప్రదర్శించారు. మొదటి బ్యాచ్‌గా వీరికి ఈ నెల 26 నుంచి పట్టణంలోని టీటీడీసీలో వృత్తిపరమైన శిక్షణ ఇవ్వనున్నట్లు సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ రాజేందర్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు 28న ఉదయం 10 గంటలకు రిపోర్టు చేయాలని సూచించారు. శిక్షణకు హాజరయ్యే సమయంలో ఒరిజినల్ విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో పాటు ఒక జిరాక్స్‌సెట్ వెంట తీసుకురావాలని పేర్కొన్నారు. శిక్షణ సమయం ఎంత ఉంటుంది, ఆ సమయంలో అభ్యర్థులకు భోజన వసతి కల్పిస్తారా అనేదానిపై ఇంకా ఎలాంటి స్పష్టతలేదని పేర్కొన్నారు.

# ఆయిల్ ఫామ్ కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నిర్మల్, మే 23 (ప్రభాత సమాచారం)**

ఆయిల్ ఫామ్ తోటలు సాగుచేసిన రైతుల ప్రజలను కోసమే నిర్మల్ జిల్లా కేంద్రంలో పామాయిల్ గెలల కేంద్రాన్ని ప్రారంభిస్తున్నటు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రీయూనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఈ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు అన్ని రకాల సాయసహాకారలు అందించడానికి సిద్ధంగా ఉందని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్‌రెడ్డి, రావుల రాంనాథ్, ముత్యంరెడ్డి, అరవింద్, జమాల్, చంద్రకాంత్, దినేష్, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి



**శ్రీరాంపూర్, మే 23 (ప్రభాత సమాచారం)**

జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలని శ్రీరాంపూర్ జీఎం ఎం. శ్రీనివాస్ తెలిపారు. శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలోని తన చాంబర్లో ఏరియా ముఖ్య అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఉదయం 8 గంటలకు నస్పూర్ కాలనీలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి అక్కడి నుంచి షిర్కే సెంటర్ మీదుగా జీఎం కార్యాలయం వరకు ర్యాలీ జరుగుతుందన్నారు. ఇక్కడి అమరవీరుల స్తూపం వద్ద, ఆచార్య జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరుగుతుందన్నారు. అనంతరం జీఎం కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. సాయంత్రం ప్రగతి మైదానంలో వేడుకలు జరుగుతాయని, ప్రత్యేక స్టాల్స్ కూడా ఏర్పాటు చేస్తున్నామని వెల్ల డించారు. కార్మికులు వారి కుటుంబ సభ్యులు పుర ప్రముఖులు హాజరై విజయవంతం చేసేలా అధికా రులు ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏజీఎం(ఫైనాన్స్) బీభత్స, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు కె. వెంకటేశ్వర్రెడ్డి, ఓసీపీ ప్రాజెక్టు అధికారులు ఏ.వెంకటేశ్వరరెడ్డి, టి.శ్రీని వాస్, ఏజెంట్ శ్రీధర్, డీజీఎంలు అరవిందరావు, ఆనంద్కుమార్, రవీందర్ వీటీసీ మేనేజర్ రామారావు, ఎన్విరాన్మెంట్ అధికారి హనుమాన్ గౌడ్, సీనియర్ పీవో కాంతారావు పాల్గొన్నారు.



## కాల్వ ఆలయ హుండీ లెక్కింపు

**దిలావర్‌పూర్, మే 23 (ప్రభాత సమాచారం)**

మండలంలోని అత్యంత ప్రాచీన ప్రాశస్త్యం గల కాల్వ అటవీ ప్రాంతంలో వెలిసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ హుండీని శుక్రవారం లెక్కించారు. ఇటీవల జరిగిన ఆలయ బ్రహ్మోత్సవాలు ముగియడంతో ఈ హుండీని లెక్కించారు. హుండీ ద్వారా రూ.3,77,446 ఆదాయం సమకూరినట్లు ఆలయవర్గాలు వెల్లడించాయి. కల్యాణం సందర్భంగా తాళిబొట్ల రూపంలో మిశ్రమ బంగారం సైతం సమకూరినట్లు వెల్ల డించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మహేందర్, దేవాదాయ శాఖ సీనియర్ అసిస్టెంట్లు మనోహర్, మాధవరావు, పాలక మండలి సభ్యులు గట్టు కాశీనాథ్, రాసరి శ్రీకాంత్, గుమ్ముల నర్సయ్య, సూర నవీన్, పూదరి శివకుమార్, దేవేందర్, లక్ష్మణ్, విఠల్, మహేందర్, నర్సారెడ్డి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వృద్ధురాలు మృతి

**నిర్మల్, మే 23 (ప్రభాత సమాచారం)**

మండలంలోని ముజిగి గ్రామంలో శుక్రవారం విద్యుత్ షాక్‌తో వృద్ధురాలు మృతి చెందినట్లు రూరల్ ఎస్సై లింబాద్రి తెలిపారు. గ్రామానికి చెందిన పెద్దగొండ గంగవ్వ (72) తన ఇంటి బయట మెట్ల సమీపంలో ఉన్న ఇనుపరాడును పట్టుకోవడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రూరల్ ఎస్సై లింబాద్రి సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. స్తంభం నుంచి ఇంటికి వచ్చే వైరుకు విద్యుత్ సరఫరా ఉండడంతో భారీ వర్షాలకు ఎర్తింగ్ ద్వారా బయట ఉన్న మెట్ల ఇనుప చువ్వలకు కూడా కరెంటు సరఫరా అయినట్లు ఎస్సై ధ్రువీకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.





### విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో

# ముందుకు సాగాలి

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, రామారావు పేటల్**

**ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేత**




**నిర్మల్, మే 23 (ప్రభాత సమాచారం)**

పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్ప రచుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని కలెక్టర్, శాసన సభ్యు లు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ, పదో తరగతి విద్యార్థులు కృషితో మంచి ఫలితాలు సాధించారని, వారి విజయంలో భాగస్వాములైన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినం దుకు గర్వంగా ఉందని, భవిష్యత్తులో మరింత స్థాయిలో రాణించి, జిల్లాకు గౌరవం తీసుకురావాలని కలెక్టర్ పేర్కొ న్నారు. కలెక్టర్, ఎమ్మెల్యేలు విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి జీవిత లక్ష్యాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, పదవ తరగతిలో గొప్ప ఫలితాలు సాధించడం అభినందనీయమని, క్రమశిక్షణతో విద్యను కొనసాగించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు దేశవ్యాప్తంగా ప్రతిభ చూపు తున్నారు అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ప్రజాప్ర తినిధులు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఈవో రామారావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం**

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**





**ఉట్నూర్, మే 23 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ప్రాథమిక దశలో నాణ్యమైన విద్య అందినప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండలంలోని లక్కారంలో సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 5రోజుల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సామర్థ్య నిర్మాణం శిక్షణ తరగతుల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని అన్నారు. విద్యార్థులకు ప్రాథమిక దశ లో నాణ్యమైన విద్య అందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం కోసం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోనీ మారుమూల గ్రామీణ ప్రాంతాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రణాళికబద్ధంగా ఉపాధ్యాయులు విద్యను బోధించాలన్నారు. ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. సమస్యల పరిష్కారం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఇటీవల వెలువడిన సివిల్ ఫలితాల్లో 76వ ర్యాంకు సాధించి సత్తా చాటిన సాయి చైతన్య తల్లికి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. విద్య వల్లనే సమాజంలో మనిషికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



### సింగరేణిలో ప్రాంతంలో విద్యార్థులను

# పట్టభద్రులుగా తీర్చిదిద్దటమే లక్ష్యం

**అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఘంటా చక్రపాణి**

**శ్రీరాంపూర్, మే 23 (ప్రభాత సమాచారం)**

సింగరేణి ప్రాంతంలో ఉన్న కార్మికులు, వారి పిల్లలను అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా విద్యా అవకాశాలు కల్పించి పట్టభద్రులుగా తీర్చిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఘంటా చక్రపాణి, సీఎండీ ఎన్ బలరామ్ నాయక్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో కార్మికులు, వారి కుటుంబ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కార్మికులను, వారి పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ఉన్న అవకాశాలపై త్వరలోనే సమగ్ర ప్రణాళిక రూపొందించి, అంబేద్కర్ యూనివర్సిటీతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు తెలిపారు. సింగరేణి సంస్థ కార్మిక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ మంచి పేరు సాధించిందన్నారు. సింగరేణి వ్యాప్తంగా బోధనకు అనుకూలమైన భవనాలను కేటాయిస్తే ఓపెన్ యూనివర్సిటీ ద్వారా స్టడీ సెంటర్లను ఏర్పాటు చేయడానికి సంసిద్ధంగా ఉన్నామన్నారు. సింగరేణి వ్యాప్తంగా అందరినీ గ్రాడ్యుయేట్లుగా మార్చడమే తమ లక్ష్యమని వెల్లడించారు.

విలేకరులు
కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY



### పులిని హతమార్చిన కేసులో

# 16 మంది వేటగాళ్ల రిమాండ్

**ఆసిఫాబాద్, మే 23 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలో ఇటీవల కొంతమంది వేటగాళ్లు పులిని చంపి దాని చర్మం, గోర్లు హాలో అవయవాలను ఓలిచి పాతిపెట్టిన సంఘటనలో ఫారెస్ట్ అధికారులు 16 మందిని రిమాండ్‌కు తరలించారు. జిల్లా ఆటవిశాఖ అధికారి నీరజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పులిని విద్యుత్ షాక్‌తో చంపి పాతిపెట్టిన ఘటనలో అనుమానితుడైన పెంచికల్‌పెట్ మండలం ఎల్లూరు గ్రామానికి చెందిన శ్రీనివాస్ అదుపులో కి తీసుకొని విచారించగా ఆయనతోపాటు మిగతా నిందితులను అదుపులోకి తీసుకొని శుక్రవారం సిర్పూర్ కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి అనంతలక్ష్మి నిందితులకు 14 రోజుల రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు వెలువరించినట్లు ఆయన వెల్లడించారు. వన్యప్రాణులను వేటాడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎఫ్ఓ హెచ్చరించారు.

# రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచాలి

**ఆదిలాబాద్, మే 23 (ప్రభాత సమాచారం)**

జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీల్లో రాణించిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో నూ ప్రతిభ కనబరచాలని డీవైఎస్వో వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో శుక్రవారం జిల్లాస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్-8,10,12 విభాగంలో బాలబాలికలకు వేర్వేరుగా పోటీలు నిర్వహించి ఎంపికైన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతున్నట్లు వివరించారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజేశ్, ఎస్జీఎఫ్ సెక్రెటరీ కాంతారావు, పెటా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పార్థసారథి, సాయికుమార్, రాకేష్, సౌమ్య పాల్గొన్నారు.

